నమస్తే తెలంగాణ

వనపర్తి

వాతావరణం
గరిష్ఠం 30.8°
కనిష్ఠం 17.7°

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntwanparthy.com పేజీలు : 16

- స్వైరవిహారం చేస్తున్న దొంగల ముఠాలు
- జిల్లాలో వరుసగా చోటు చేసుకుంటున్న దొంగతనాలు
- తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తున్న దోపిడీ దొంగలు
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న వరుస సంఘటనలు
- 20 ఇండ్లల్లో లూటీ చేసిన నిందితులు
- వారం రోజుల్లో మూడు ప్రాంతాల్లో చోరీలు
- పోలీసుల అదుపులో ఓ ముఠా సభ్యుడు
- వివరాలను చెప్పేందుకు విసుక్కుంటున్న పోలీసులు

సెంటర్ స్ప్రెడ్‌లో..





తాళం వేస్తే.. చోరీ తథ్యం!



పారాహుషార్..! జిల్లాలో దొంగలు పడ్డారు..! ముఠాలుగా ఏర్పడి హల్‌చల్ చేస్తున్నారు.. స్వైరవిహారం చేస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్నారు.. పగలు, రాత్రి తేడా లేకుండా చోరీలకు పాల్పడుతున్నారు.. తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేస్తూ ఇంట్లో ఉన్న నగదు, బంగారం, ద్విచక్రవాహనాలు ఎత్తుకెళ్తున్నారు.. కొద్ది రోజులుగా వనపర్తి, కొత్తకోట, పెబ్బేరులో దాదాపు 20 ఇండ్లను లూటీ చేసి పోలీసులకు సవాల్ విసురుతున్నారు.. జిల్లా ఏర్పడినప్పటి నుంచి ప్రశాంతంగా ఉన్న జిల్లా వాసులు, వారం రోజులుగా జరిగిన మూడు వరుస దొంగతనాలతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.. దొంగలు వరుస చోరీలకు పాల్పడుతుండడంతో ప్రజలు కంటి మీద కునుకు లేకుండా పహారా కాస్తున్నారు.. కాగా, దోపిడీ దొంగల ముఠాలోని ఓ సభ్యుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం అందగా, ఈ విషయాన్ని వెల్లడించేందుకు ఓ పోలీసు అధికారి అసహనం వ్యక్తం చేశారు..

- వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

జూన్ చివరి నాటికి శుద్ధజలం

- రైతుల సంక్షేమం, పల్లెల పచ్చదనం కోసం నిరంతర విద్యుత్ సరఫరా
- పంటలను నిల్వ ఉంచుకునేందుకు గోదాముల ఏర్పాటు
- ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉండాలి
- చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌లలో వేయాలి
- తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించుకోండి
- ఎల్ ఈడీ బల్బులతో విద్యుత్ పొదుపు చేసుకోవాలి
- వైద్య సేవలు మెరుగుపరుచుటకు అంబులెన్స్ ఏర్పాటు
- లో వోల్టేజీ పరిష్కారానికి సబ్ స్టేషన్ ఏర్పాటు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

16

ఖిల్లాలో ఉద్రిక్తత

- సర్పంచ్‌కు బెదిరింపులు
- మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకున్న సీఐ
- అధికారులు చెప్పినా వినిపించుకోని వైనం
- ధర్నాకు దిగిన గ్రామస్తులు, సర్పంచ్, దుకాణ యజమానులు
- వారం గడువు మేరకు విరమణ
- నిర్మాణాల వద్ద సిమెంట్‌ను తీస్తుండగా మరోసారి బెదిరింపు
- మనస్తాపానికి గురై ఎలక్ట్రికల్ టవరెక్కిన సర్పంచ్
- సాయంత్రం వరకు ఉద్రిక్తత
- రికార్డుల ఆధారంగా నిర్ణయాలు
- ఆర్డీవో చంద్రారెడ్డి

06





మహిళలు సాధికారత సాధించాలి

- సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం కావాలి
- ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయినులకు సన్మానం
- వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల అందజేత
- జ్యోతి ప్రజ్వలన చేసి పూలే 187వ జయంతి వేడుకలను ప్రారంభించిన కలెక్టర్ శ్వేతా మహంతి

06

నెరవేరిన మూడు దశాబ్దాల కల!

- మరమ్మతుకు నోచుకోని నిర్విన్-పాలెం రహదారి
- ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్తులు, టీఆర్ఎస్ నాయకులు
- సీఎంతో సంప్రదింపులు జరిపి రూ.కోటి నిధులు మంజూరు
- సంబురంలో మునిగితేలుతున్న గ్రామస్తులు

09

Who is sitting opposite to F ?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:
4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:
Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.
A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:
A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:
Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:
P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:
Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.
You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

స్వామియే శరణం అయ్యప్ప

కన్నుల పండుగగా అయ్యప్ప మహాపడి పూజ

హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, రాజకీయ ప్రముఖులు

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అమరచింత

భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన అయ్యప్ప ఆలయం



స్వామి వారికి అభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే స్వర్ణసుధాకర్‌రెడ్డి

అమరచింత : మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహాపడి పూజ కన్నుల పండువగా జరిగింది. ఉదయం 9గంటలకు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక అశ్వవాహనంపై పట్టణంలో ఊరేగించారు. అనంతరం మహా పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 108 కలశాలను ఏర్పాటు చేశారు. మహిళలు మహా కుంకుమార్చనలో వేలాదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్‌రెడ్డి, దయాకర్ రెడ్డి, టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవరి మల్లప్ప, కాంగ్రెస్ టీపీసీసీ గల్ఫ్ ఇన్‌చార్జి నంగి దేవేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు కొండయ్య, టీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు నరేష్‌రెడ్డిలు పాల్గొని కలశ పూజ నిర్వహించారు. మహాపడిపూజలో అయ్యప్ప భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాపడి పూజ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో అమరచింత మార్మోగింది. పడిపూజ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గోపాల కృష్ణ, ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, జడ్పీటీసీ బాలకిష్టన్న, ఉపసర్పంచ్ మమత, ఎస్ఐ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ విష్ణు, టీఆర్‌ఎస్, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, నాయకులు గోపీ, మహేందర్‌రెడ్డి, మనోహర్‌రాజు, మేర్వరాజు, విజయ్ యాదవ్, అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.



మహాపడి పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

వెయిట్‌లిఫ్టింగ్‌లో సింధు ప్రతిభ

రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పతకాల పంట

అంతర్జాతీయ స్థాయి పోటీలకు అడ్డుపడుతున్న ఆర్థిక పరిస్థితులు

సాట్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మదనాపురం : మండలంలోని కొన్నూరు గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి కూతురు సింధు వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో 10 పతకాలు, రాష్ట్రస్థాయిలో 20 పతకాలు సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డుపడుతున్నాయని గోపాల్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఎంపీటీసీ సభ్యురాలు అనంతు జయంతమ్మ దంపతులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుధవారం హైదరాబాద్‌లో సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డిని కలిశారు. అనంతరం సింధు విషయం తెలిపి వెయిట్ లిఫ్టింగ్‌లో తను సాధించిన పతకాల గురించి వివరించారు. భవిష్యత్తులో ఈ అమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే ఆర్థిక సహాయం అందించాలని వినతిపత్రం అందజేశారు.



సాట్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ఆల

కస్తూరి రంగడిని దర్శించుకున్న..

శ్రీరంగం స్థానాచార్యులు



ఉత్సవ వాహనాలను తిలకిస్తున్న దృశ్యం

శ్రీరంగాపూర్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీరంగాపురం రంగనాథస్వామిని మంగళవారం తమిళనాడు శ్రీరంగం స్థానాచార్యులు(ఆల్వార్ వంశీయుడు) పరాసర లక్ష్మీనరసింహ భట్టారస్వామి దర్శించుకున్నారు. మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. స్వయంభువు గా వెలసిన శ్రీదేవి భూదేవి రంగనాథస్వామి మూలవిరాట్టు కు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను తిలకించారు. ఆల య ప్రాముఖ్యతను ఆర్చకులు కన్నయ్య స్వా మి ఆయనకు వివరించారు. ఆలయ శిల్ప సౌందర్యం అమోఘమని ఆయన అన్నారు. నెల రోజుల పాటు నల్గొండలో జరుగుతున్న రామాలయ ప్రవచనాలకు వచ్చానని, వనపర్తి జిల్లాలో కూడా రంగనాథస్వామి వెలిసాడని తెలియడంతో స్వామివారిని దర్శించుకునేందుకు శ్రీరంగాపురం వచ్చినట్లు భట్టారస్వామి తెలిపారు. ఎక్కడో శ్రీరంగంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీరంగడు వనపర్తి ప్రాంతంలో వెలియడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. ధనుర్మాసంలో స్వామివారిని దర్శించుకుని సేవచేసుకోవడం తన అదృష్టమన్నారు. ఆలయ శిల్పసౌందర్యం అద్భుత మన్నా రు. ఆయనతో పాటు నల్గొండ నుంచి వచ్చిన 100 మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

స్ప్రింక్లర్ పైపుల పంపిణీ

గోపాల్‌పేట : రేవల్లి మండలంలోని చీర్కపల్లి గ్రామ రైతులకు సబ్సిడీ మంజూరైన 26సెట్ల స్ప్రింక్లర్ పైపులను బుధవారం ఎమ్మెల్యే చిన్నారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, మున్ననూర్ సర్పంచ్ శేఖర్ యాదవ్, మండల నాయకులు చింతకుంట శంకర్‌రెడ్డి, డీలర్ అరవింద్‌రెడ్డి, నర్సింహ్మాశెట్టి, హనుమంతు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు

వనపర్తి క్రైం : మండలంలోని నాచహల్లి తండాలో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 400లీటర్ల బెల్లం పానకం, 4లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ట్రాస్క్‌ఫోర్స్ ఎస్ఐ వెంకటరాములు తెలిపారు. ఈదాడులలో హెడ్‌కానిస్టేబుల్ భగవంత్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

నేడు జిల్లా కేంద్రానికి అంబేద్కర్ రథయాత్ర

వనపర్తి టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రాజ్యాధికారమే సాధనగా పూలే, అంబేద్కర్ జాతర కమిటీ రథయాత్ర గురువారం వనపర్తి జిల్లా కేంద్రానికి రానున్నదని జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు బలరాం తెలిపారు. ఈ రథయాత్ర హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ నుంచి బయల్దేరి వనపర్తికి రానున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి యాదవ సంఘ భవనంలో గురువారం ఉదయం 11 గంటలకు సామాజిక న్యాయం-రాజ్యాధికారం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు అన్ని కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన, బహుజన, మహిళ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుకు సుధాకర్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుల నరేందర్‌గౌడ్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య హాజరవుతారని తెలిపారు.

మహబూబ్‌నగర్ పురపాలక సంఘం

File No. B3/2719/2017, **Date: 02-01-2018**

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా పట్టణ ప్రజలకు మరియు వ్యాపారస్థులకు తెలియజేయునది ఏమనగా, ఫైలు నెం. బి3/2719/2017, తేది: 30-11-2017 ద్వారా నమస్తే తెలంగాణ తెలుగు దినపత్రిక, మహబూబ్‌నగర్ జిల్లా ఎడిషన్ యందు తేది: 02-12-2017 నాడు, ఈ దిగువ తెలిపిన షాపుల యొక్క లీజుదారులు అద్దెల బకాయిలు మొత్తం, తేది: 08-12-2017 వరకు చెల్లించవలసినదిగా, పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది, ఇంకా ఈ క్రింది చూపబడిన కొంత మంది షాపు లీజుదారులు, ఎలాంటి బకాయిలు చెల్లించలేదు, అట్టి బకాయి షాపు లీజుదారులు వేలం పాట ముందే అనగా తేది: 09-01-2018, మొత్తం బకాయిలు చెల్లించినచో, అట్టి షాపును బహిరంగ వేలం పాట యందు రద్దు పరచబుడును.

కావున ఈ దిగువ తెలిపిన షాపులను లీజు, రద్దు చేస్తు మరియు డిపాజిట్ అమౌంట్‌ను ఉన్నది ఉన్నట్టుగా షరతులకు లొబడి నెలసరి అద్దె ప్రాతిపదికన, కేటాయించుటకు మహబూబ్‌నగర్ పురపాలక సంఘం కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించడమైనది

బహిరంగ వేలము లో పాల్గొనుటకు దరఖాస్తు సమర్పించుటకు చివరి తేది: 10-01-2018, మధ్యాహ్నం 5-00 గం॥ల వరకు బహిరంగ వేలము తేది: 12-01-2018, సమయం: 11-00 గం॥లకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించబడును.

క్రమ సంఖ్య	షాపు నెం.	వైశాల్యం (పొడువు X వెడల్పు) చదరపు అడుగులు	మొత్తం వైశాల్యం చదరపు అడుగులు	గుడ్ విల్ (రూపాయలు)	నెలసరి అద్దె మరియు అదనంగా సర్వీస్ ట్యాక్స్	రూల్స్ ప్రకారంగా కేటాయించబడిన షాపులు
1	2	3	4	5	6	7
1	F15	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
2	F16	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
3	F17	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
4	F19	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
5	F29	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
6	F36	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
7	F37	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
8	F38	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
9	F39	17.3 x12.20	211.06	150000	6019	జనరల్
10	F45	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
11	F49	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
12	S16	24.6 x12.1	297.66	150000	6955	షెడ్యూల్ కులములు
13	N6	20.0 x11.20	224.00	150000	6019	షెడ్యూల్ కులములు
14	N7	20.0 x12.40	248.00	150000	6019	షెడ్యూల్ కులములు
15	N9	16.5 x11.60	191.40	100000	5010	షెడ్యూల్ తెగలు
16	N10	16.2 x12.10	196.40	100000	5500	జనరల్
17	N14	23.1 x12.10	279.51	125000	6955	జనరల్
18	N15	23.1 x12.10	279.51	125000	6955	జనరల్
19	N17	24.6 x12.10	297.66	150000	6955	జనరల్
20	K 6/2	23.80 x12.10	287.98	150000	6955	షెడ్యూల్ తెగలు
		Padmavathi Colony (beside SBH Bank)				
21	5	17.0 x10.00	170.00	100000	7323	జనరల్
22	10	17.00 x10.00	170.00	100000	7323	జనరల్

వేలము నిబంధనలు

1. పై పట్టిక కాలమ్ నెం.5లోచూపించిన గుడ్‌విల్ డబ్బులు, శ్రీయుత కమీషనర్, మహబూబ్‌నగర్ పురపాలక సంఘం పేర ఏదైన జాతీయ బ్యాంకులో తీసిన డిమాండు డ్రాఫ్టును నిర్ధారిత దరఖాస్తుతో పాటు జతచేసి పైన చూపిన దరఖాస్తు సమర్పణ తేదిలలో మున్సిపల్ కార్యాలయములో సమర్పించి రశీదు పొంది, ఆయా దుకాణములకు నిర్ణయించిన బహింరగ వేలము తేది మరియు సమయమున జరుగు వేలము పాటలో పాల్గొనవలెను.
2. దరఖాస్తుతో పాటు (1) నివాస ధృవీకరణ పత్రము లేదా రేషన్ కార్డు (2) కుల ధృవీకరణ పత్రము (3) నో డ్యూ సర్టిఫికేట్.
3. వేలములో ఎక్కువ మొత్తంకి షాపు దక్కించుకొనటువంటి వారు ధృవీకరణ పొందిన రోజు నుండి 7 దినములలో పాట పాడినటువంటి నెలసరి అద్దె ఆరు 6 మాసములకు అడ్వాన్సు రూపములో మరియు గుడ్‌విల్ అమౌంట్‌తో పాటు కార్యాలయములో చెల్లించి రశీదు పొందవలెను. లేని యెడల దరావత్తు సొమ్ము వాపసు ఇవ్వబడదు.
4. షాపు కేటాయింపు పత్రము పొందిన తేది నుండి 30 రోజులలో లీజ్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ శాఖ వారి ద్వారా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను మరియు షాపు కేటాయింపు పత్రము పొందిన 7 రోజులలో లీజ్ డీడ్ రిజిస్ట్రేషన్ సంబంధించి వేలములో నిర్ణయించబడి నెలసరి అద్దె ప్రకారము 9 సం॥ల అద్దె విలువ పై 1 శాతం రుసుమును స్టాంప్ డ్యూటి మరియు రిజిస్టేషన్ నిమిత్తము పురపాలక సంఘ కార్యాలయములో విధిగా చెల్లించవలెను.
5. వేలములో నిర్ధారించబడిన నెలసరి అద్దెను ప్రతి నెల విధిగా 10వ తారీఖు లోపు చెల్లించవలెను. నిర్ణీత గడువు నుండి 30 రోజులలో అద్దె చెల్లించని యెడల లీజు రద్దు చేయబడును.
6. వేలములో పాల్గొనువారు పురపాలక సంఘంకు ఎలాంటి బకాయి ఉండరాదు.
7. వేలములో ఎటువంటి కారణము తెలుపకుండా రద్దు పరచి తిరిగి వేలము వేయుటకు మరియు వేలమును వాయిదా వేయుటకు కమీషనర్ గారికి అధికారము కలదు.
8. ఇట్టి వేలము కౌన్సిల్ ఆమోదమునకు లోబడి యుండును.
9. బహిరంగ వేలములో ఎక్కువ మొత్తము పాట పాడిన వారికి వేలము పాట హక్కు వర్తింపుచేయబడును.
10. వేలము షాపు పొందిన వారు ఎట్టి పరిస్థితులలో కూడ ఇతరులకు సబ్ లీజు / కిరాయి ఇవ్వకూడదు.
11. అగ్రిమెంటులోని నిబంధనలను అతిక్రమించిన యెడల ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండా లీజును రద్దు పరిచి తిరిగి వేలము వేయు అధికారము కమీషనర్ గారికి ఉండును.
12. మిగతా వివరములు కార్యాలయము పనివేళలో తెలుసుకొనవచ్చును.
13. వేలములో పాల్గొనదలచిన వారు రూ.100/-లు కార్యాలయములో చెల్లించి దరఖాస్తు ఫారము పొందగలరు.
14. ఒక షాపులో విజయవంతంగా బిడ్ గెలిచిన వారు మరొక షాపు వేలములో పాల్గొనుట నిషేదించనైనది.
15. ప్రభుత్వము అనుమతించిన వ్యాపారములు మాత్రమే చేయవలెను.
16. మున్సిపల్ చట్టము నిషేధించిన వ్యాపారములు కూడా పై షాపులలో నిర్వహించరాదు.
17. ప్రభుత్వ ఉద్యోగి / మున్సిపల్ ఉద్యోగులు షాపు బహిరంగ వేలములో పాల్గొనుటకు అనర్హులు.
18. నెలసరి అద్దెపై సర్వీసు చార్జీలు సెంట్రల్ ఎక్స్‌చేంజ్ వారికి చెల్లించుటకు మరియు ఇతర ట్యాక్స్‌లు ప్రభుత్వము వారిచే విధించునటువంటివి అదనముగా చెల్లించాలి.

సం/- కమీషనర్
మహబూబ్‌నగర్ పురపాలక సంఘం


చింతకుంట ఉన్నత పాఠశాలలోసావిత్రీబాయి పూలే విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచ్ కృష్ణయ్య


పెబ్బేరులో నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు


శ్రీరంగాపూర్: జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

చైతన్య దీపిక సావిత్రీబాయి

◆ ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు

పెబ్బేరు, నమస్తే తెలంగాణ: భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బీఎస్పీ మండల అధ్యక్షుడు గుడిసె రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు .తెలంగాణ తల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బహుజన వర్గాలకే కాకుండా అగ్రవర్గాల మహిళలకు కూడా విద్యాబుద్ధులు నేర్పిన చదువుల తల్లి అని సావిత్రీబాయి పూలే సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకురాలు అద్దాల బాలమ్మ, గోనెల నాగన్న, లక్ష్మి, చిల్లెమ్మ, రాములు, దినేష్, శాంతయ్య, తిరుపతయ్య, నరసింహ, రవి, ఈశ్వర్ పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు రూరల్: పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్య నభ్యసించాలన్న ఆకాంక్షను దేశంలో ప్రభవింపజేసిన చైతన్య దీపిక సావిత్రీబాయి పూలే అని పలువురు వక్తలు పేర్కొనారు. పెబ్బేరు మండలంలో బుధవారం సావిత్రీబాయి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పాతపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత, తెలంగాణ రైతాంగ సమితి నాయకుడు జక్కుల వెంకటయ్య, సర్పంచ్ సుభద్రమ్మ, కుల నిర్మూలన పోరాట సమితి నాయకురాలు మరియమ్మ, రైతు సంఘం నాయకులు ఆర్.భాస్కర్, పరమేష్‌నాయి, ఎల్లస్వామి, వైనం ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు వీరశేఖరాచారి తదితరులు పాల్గొన్నారు. సావిత్రీబాయి జీవితం అందరికీ ఆదర్శం కావాలని వారు కోరారు. కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి, ఉపాధ్యాయులు నిరంజనయ్య, శాంతాబాయి, తేజేశ్వరి, మద్దమ్మ, రాజేశ్వరి, శైలజ పాల్గొన్నారు. ఏటిగడ్డ శాఖాపూర్‌లో జ్యోతీరావుపూలే యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్: మండల కేంద్రమైన పాన్‌గల్, రేమద్దుల,చింతకుంట ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆయా పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంలు పద్మావతి, లత,సర్పంచు కృష్ణయ్యలు మాట్లాడుతూ మహిళలు కట్టుబాట్లకు లోబడి బయటకు రాలేని రోజుల్లో సావిత్రిబాయి పూలే మహిళల సాధికారత కోసం ఒక నిశబ్ధ విప్లవాన్ని నడిపారని అన్నారు. సావిత్రిబాయి జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

శ్రీరంగాపూర్‌లో..

శ్రీరంగాపూర్: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మండలంలోని వివిధ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సావిత్రిబాయి చిత్రపటానికి పార్టీ అంసెంబ్లీ ఇంచార్జి కేశపాగ మద్దిలేటి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి ఉపాధ్యాయులతో కలిసి సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, సావిత్రీబాయి జీవిత్ర చరిత్రతోపాటు భారతదేశ మహిళల కోసం సావిత్రీబాయి చేసిన పోరాటాలను విద్యార్థులకు బోధించారు. వెంకటాపూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ వనపర్తి నియోజకవర్గ అధ్యక్షుడు మద్దిలేటి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూడెం ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శి నారాయణ, నాయకులు దస్తగిరి, దేవదాసు, కురుమయ్య, రామచంద్రయ్య, శ్రీరాం, బాలకిష్టి పాల్గొన్నారు.

చిన్నంబావిలో..

చిన్నంబావి: మండలంలోని కేజీబీ పాఠశాల(పెద్దమారూర్) పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిలను ఉద్దేశించి టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో అక్షరాభ్యాసం చేసిన తొలి మహిళ అని, నిరక్షరాస్యులకు చదువు చెప్పి అక్షరాస్యులుగా తీర్చి దిద్ది చదువుల తల్లిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి సావిత్రీబాయి అని పేర్కొన్నారు.ఆ మహనీయురాలి జాడలో ప్రతి విద్యార్థి, విద్యార్థులు నడవాలని సూచించారు. అదేవిధంగా బెక్కెం గ్రామంలోని జడ్పీహైస్కూల్‌లో సావిత్రీబాయి జయంతి వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, కాశన్న, మానస, భారతి, బెక్కెం జడ్పీహైస్కూల్ ఇంచార్జీ హెచ్‌ఎం తిరుమలేషాచారి, వెంకటకృష్ణారెడ్డి, వెంకటస్వామి, మోహన్‌లాల్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

పాన్‌గల్: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో డబుల్‌బెడ్‌రూం నిర్మాణానికి బుధవారం తహసీల్దార్ అలెగ్జాండర్, సర్వేయర్ రంగస్వామి, టీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్యసాగర్‌లు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి మొత్తం 62 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయని, వాటి నిర్మాణానికి సర్వే నెంబర్ 58లో దాదాపు 10ఎకరాల స్థలం అనువుగా ఉందన్నారు.పూర్తి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతి వచ్చిన వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పసుపుల నర్సింహ, వీఆర్‌వో శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

సకాలంలో ఆసరా పింఛన్లు పంపిణీ చేయాలి


కేతేపల్లిలో పోస్టాఫీసు ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

పాన్‌గల్: ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కేతేపల్లి గ్రామంలోని పోస్టాఫీసు ఎదుట వృద్ధులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పి.కళావతమ్మ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి సంబంధించి నగదు డబ్బులు బ్యాంకుల్లో తగినంగా లేకపోవడంతో రెండు రోజులుగా కేతేపల్లి పోస్టాఫీస్ మూత పడిందని, దీంతో వృద్ధులు పెన్షన్లకోసం పోస్టాఫీసు ముందు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటవ తేదీన ఆసరా పెన్షన్ ఇవ్వకుండా అధికారులు ఇష్టం వచ్చినప్పుడు ఇవ్వడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరి వేలిముద్రలు సరిగా క్యాప్చర్ కావడంలేదని మూడు నెలలకుపైగా పెన్షన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు.

వనపర్తి జిల్లా పరిధిలో పెన్షన్లకోసం నెలకు రూ. 10కోట్లు అవసరం కాగా, ఇప్పటికీ కేవలం రూ.5 కోట్లు మాత్రమే సరఫరా చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నోట్లరద్దే దీనికి ప్రధాన కారణమన్నారు. పంపిణీలో వైఫల్యం నశించాలని, పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో హరిత

వ్యవసాయంలో..
శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి

పాన్‌గల్: రైతులు శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించుకొని అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారి హరిత అన్నారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజనలో భాగంగా బుధవారం మండలంలోని మహ్మదాపూర్, దొండాయిపల్లి గ్రామాలలో వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటిలభ్యత ఉన్న ప్రదేశాలలో మాత్రమే యాసంగి పంటలను సాగుచేయాలని కోరారు. రాయితీపై స్ప్రింక్లర్ పైపులు, బోరు మోటార్లు తదితర వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు పాసుబుక్ జిరాక్స్,ఆధార్‌కార్డు,బ్యాంక్ అకౌంట్ పాసుపుస్తకం జిరాక్స్‌లతో అధికారులను సంప్రదించాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ జయరాములుసాగర్, ఏఈవో నరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలడుగు సుధాకర్

హమాలీల కోసం సమగ్ర శాసనం చేయాలి
-హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పెబ్బేరు రూరల్: ఆల్ హమాలీ వనపర్తి జిల్లా తొలి మహాసభలు పెబ్బేరు రంగాపురం గ్రామంలో బుధవారం నిర్వహించారు. జి.బాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణాలో ఎనిమిది లక్షల మంది హమాలీలున్నారన్నారు. సంక్షేమం, భద్రతలు కరువైన హమాలీల అభ్యున్నతికి సమగ్రశాసనం చేయాలని ఆయన కోరారు. వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న హమాలీలకు ప్రభుత్వం చేయూత ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, బీమా వసతి, గుర్తింపు కార్డులతోపాటు పలు రకాల సౌకర్యాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, మండల నాయకులు బి.రాములు, ఆంజనేయులుగౌడు, పులేందర్, రవి, పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

బెక్కెంలో సీజనల్ హాస్టల్ ప్రారంభం


హాస్టల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

చిన్నంబావి : శ్రామిక చైతన్య కేంద్రం ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లలు, జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారి పిల్లల కోసం శ్రామిక చైతన్య కేంద్రం వారు సీజనల్ హాస్టల్‌ను మండలంలోని బెక్కెం గ్రామంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రామిక వికాస కేంద్రం కార్యదర్శి చిన్నస్వామి మాట్లాడుతూ ఏ దిక్కూ లేని పిల్లలు, అనాథ పిల్లల కోసం తమ సంస్థ ద్వారా 58 మంది విద్యార్థుల కోసం ఈ హాస్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. 1నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం టిఫిన్, రాత్రికి భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలమ్మ, పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం తిరుమలేషాచారి, వెంకటస్వామి, వెంకటకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

వేగంగా మిషన్ భగీరథ పనులు



మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం కాలువ తీస్తున్న దృశ్యం

మదనాపురం : ఇంటింటికి శుద్ధజలం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం పనుల్లో వేగం పెరిగింది. మండల కేంద్రంలో దాదాపు 7.5కిలోమీటర్ల విస్తీర్ణం ఉండంగా, బుధవారం వరకు 5.5కిమీ మేర పనులు పూర్తిచేశారని సర్పంచ్ భాగ్యమ్మ చెప్పారు. వడ్డెర కాలనీ, ఎస్సీకాలనీ, పాత బీసీ కాలనీలలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్‌తో సహా పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రధాన రహదారి వెంబడి, కొత్త బీసీ కాలనీలలో పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే గ్రామం మొత్తం పనులు పూర్తిచేస్తామని మెగా కన్‌స్ట్రక్షన్ మండల ఇన్‌చార్జి సూపర్‌వైజర్ మధు తెలిపారు. మిషన్ భగీరథ పనులను టీఆర్‌ఎస్ నాయకులు బాలకృష్ణ, ఖాజ, కుర్మన్నలు పరిశీలించారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ కార్యదర్శి నరేష్

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : గ్రామంలో ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ బాలకిష్టమ్మ, కార్యదర్శి నరేష్‌లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మరుగుదొడ్ల నిర్మాణాలు, ఇంటిపన్ను, నల్లా బిల్లుల చెల్లింపులపై చర్చించారు. ప్రజలు పన్నులు క్రమం తప్పకుండా చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులతోనే పంచాయతీ అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామంలోని గర్భిణులను ప్రసవం కోసం సర్కారు దవాఖానకు వెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కేసీఆర్ కిట్, నగదు పారితోషికం కూడా ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛత ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం లక్ష్మి, అంగన్‌వాడీ అరుణ, గ్రామస్తులు రాములు, మాసన్న, వెంకటేష్, కొండన్న, మోసిన్, మొగిలి, నాగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరిస్తున్న సర్పంచ్ విజయేందర్ రెడ్డి

మదనాపురం : మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో బుధవారం సర్పంచ్ విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, ఇంకుడు గుంతలు, మురుగు కాల్వల నిర్మాణంపై చర్చించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు నాగిరెడ్డి, చిన్న సవరయ్య, సాయిబాబా, వడ్డెరాజు, వాకిటి శ్రీను, కావలిరాజు, కురుమూర్తి, ఏఎన్‌ఎం బాలీశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్, ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో..

ముందుకు సాగాలి

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



మదనాపురంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఈవో

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ 150 ఏళ్ల కిందట స్త్రీల చదువు కోసం కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. 1831 జనవరి 3న జన్మించిన సావిత్రీబాయి పూలే మానవుడు మానవుడిగా జీవించాలని, ప్రతిఒక్కరూ విలువలతో బతకాలని, విద్య, ఆరోగ్యం ప్రజల హక్కుగా ఉండాలని ఆకాంక్షించారని ఆమె సేవలను కొనియాడారు. అసమానతలను ఎదుర్కొని అధిపత్య వర్గాలు, కుల, మత చాందసవాదులకు భయపడకుండా సామాజిక విప్లవం కోసం ఎన్నో పాఠశాలలు స్థాపించి చదువు నేర్పిన మహనీయురాలని అన్నారు. సావిత్రీబాయి పూలే జీవితం ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా, సామాజిక కార్యకర్తగా కొనసాగిందని, ఆమె జీవితాన్ని విద్యార్థులు, స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ దైవాదీనం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరీం, ఏఐఎస్‌ఎఫ్ ప్రతినిధులు ఖలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు పట్టణ కేంద్రంలోని జేపీసీ శిబిరం దగ్గర బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. దళిత, బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి వినోద్‌కుమార్, మండల అధ్యక్షుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతిని ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా ఉండి మహిళలకు విద్యనందించేందుకు కృషిచేసిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, ఉప సర్పంచ్ బోయేజ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాములుయాదవ్, కృష్ణారెడ్డి, సుభాష్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు తదితరులు ఉన్నారు.

మదనాపురంలో..

మదనాపురం : మండలంలోని కొన్నూరు ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కురుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీఈవో సుశీందర్ రావు పాల్గొని సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. అనంతరం 10 తరగతికి సంబంధించిన యాక్షన్‌ప్లాన్ గురించి, వివిధ తరగతులకు సంబంధించిన గణిత సామర్థ్యాలను విద్యార్థులనుంచి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అరవింద్, గోపాల్, వెంకటేష్, చంద్రశేఖర్, సునీత, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే సేవలను కొనియాడారు. సావిత్రీబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, విమల, శ్రీదేవిలు, శ్రీనివాసులు, రాఘవేందర్, బషీర్‌అహ్మద్, బీచుపల్లయ్య, కరుణాకర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం



అమరచింత జడ్పీహైస్కూల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

స్త్రీ నిధి సేవలు విస్తరించాలి

-స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ శిరీష్‌కుమార్



స్త్రీనిధి శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న స్త్రీనిధి రీజినల్ మేనేజర్ శిరీష్‌కుమార్


కొత్తకోట : మహిళా సంఘాలకు అనుసంధానంగా ఉన్న స్త్రీనిధి సంస్థ సేవలను విస్తరింపజేయాలని స్త్రీనిధి రీజినల్ మేనేజర్ శిరీష్‌కుమార్ అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో కొత్తకోట, అమరచింత, పెద్దమందడి మండలాల మహిళా సంఘాల కార్యనిర్వాహకులు, బుక్ కీపర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీనిధి పథకం మహిళా సంఘాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 2357 గ్రామ సంఘాల నుంచి 4714 మంది పదాధికారులు, 2357 వీవోఏలు స్త్రీనిధి పట్ల పూర్తి సమాచారం తెలుసుకుని మహిళ సంఘాలపై పర్యవేక్షణ చేస్తారని అన్నారు. తమ కింది స్థాయి సంస్థలకు ఆధార్ సీడింగ్, ఐరిస్ పద్ధతులు తెలుసుకుని లబ్ధిదారుల ధ్రువీకరణ తదితర అంశాలపై పూర్తిస్థాయి పాత్ర పోషిస్తారని అన్నారు. అర్హత కలిగిన సంఘ సభ్యులకు సకాలంలో రుణాలు మంజూరు అయ్యేలా తమ బాధ్యతలు నిర్వహిస్తారని అన్నారు. వందశాతం స్త్రీనిధి రుణాలు వసూలు అయ్యేలా వీవోఏలు బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్లు వెంకటేష్, తిరుపతయ్య, దీప్తి, ఏపీఎం శ్రీనివాస్, సీసీ దయానందరాజు, సంగీత, మహిళ సంఘాల బుక్ కీపర్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ప్రజా చైతన్యానికి టీ మాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు శ్రీహరి, జడ్పీటీసీ బాలకిష్టన్న, సర్పంచ్ గంగాధర్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన టీమాస్ సమీక్షా సమావేశంలో జనవరి నెల టీమాస్ కార్యాచరణ గూర్చి చర్చించారు. జనవరి 10 వరకు ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి టీమాస్ కమిటీలు వేయాలన్నారు. జనవరి 17న అఖిల భారత కార్మిక సమ్మెకు మద్దతునిస్తూ పాల్గొనాలన్నారు. జనవరి 22న జిల్లా కలెక్టరేట్ ముందు సామూహిక ధర్నా చేపట్టాలన్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ పీఠికను కాపాడుకుంటామని అన్నారు. నెల మొత్తం వివిధ కార్యక్రమాలను టీమాస్ ప్రతినిధులందరూ కలిసి నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో టీమాస్ సామాజిక ప్రజా సంఘాల ఐక్య సభ్యులందరూ పాల్గొన్నారు.

సంకిరెడ్డిపల్లిలో స్ప్రింక్లర్ల పంపిణీ

కొత్తకోట : మండలంలోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రైతులకు స్ప్రింక్లర్ పైపులను ఉద్యానవన శాఖ అధికారులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ టీఆర్ఎస్ నేత వంశీధర్‌రెడ్డి, ఎంపీటీసీ బీసన్న, రైతులు రాములు, ఆంజయ్య, శైలేశ్వర్‌రెడ్డి, కురుమయ్య, యాదవ్, వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



ఖిల్లాలో ఉద్రిక్తత

సర్పంచుకు బెదిరింపులు

- మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకున్న సీఐ
- అధికారులు చెప్పినా వినిపించుకోని వైనం
- ధర్నాకు దిగిన సర్పంచ్, గ్రామస్తులు, దుకాణ యజమానులు
- వారం రోజుల గడువు మేరకు ధర్నా విరమణ
- నిర్మాణాల వద్ద సిమెంట్‌ను తీస్తుండగా మరోసారి బెదిరింపు
- మనస్తాపానికి గురై ఎలక్ట్రికల్ టవరెక్కిన సర్పంచ్
- సాయంత్రం వరకు నెలకొన్న ఉద్రిక్తత
- రికార్డుల ఆధారంగా నిర్ణయాలు : ఆర్డీవో చంద్రారెడ్డి



సీఐతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు



ఖిల్లాఘణపురం బస్టాండ్‌వద్ద ధర్నా చేస్తున్నగ్రామస్తులు

ఖిల్లాఘణపురం : మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంపై ఉద్రిక్తత నెలకొంది. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో కలెక్టర్ శ్వేతామహంతి రూ.5లక్షల నిధులను మంజురు చేశారు. తహసీల్దార్ హరిలాల్, పురావస్తు శాఖ అధికారి బాలరాజులు ముస్లింలు, గ్రామస్తులతో చర్చించి పాత మరుగుదొడ్ల దగ్గరే కొత్త వాటిని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో సర్పంచు సామ్యానాయక్‌తో పాటు గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి బుధవారం బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నారు. ఈ సమయంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టరాదని సూచించారు. అధికారుల ఆదేశాల మేరకు నిర్మాణాలు చేపడుతున్నామని పోలీసులకు సర్పంచుతోపాటు గ్రామస్తులు వివరించారు. అయినా సీఐ సోంనారాయణసింగ్ వినకుండా పనిచేస్తున్న కూలీలు, సర్పంచు, గ్రామస్తులపై దురుసుగా మాట్లాడి పనులు నిలిపివేయాలంటూ బెదిరింపులకు దిగాడు. 'నేను చిటికేస్తే నీ వైపు ఉన్న వాళ్లంతా నా వైపు వచ్చి చేరుతారు, నీవు ఒక్కడివి ఏం చేస్తావు' అంటూ సర్పంచ్‌ను అవమానపరిచినట్లు స్థానికులు తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన సర్పంచ్, గ్రామస్తులు, యువకులు, మహిళలు, విద్యార్థినులు, ప్రజా ప్రతినిధులు రోడ్డుపై అడ్డంగా కూర్చుని సీఐ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. ఇందుకు స్థానిక దుకాణ యాజమానులు కూడా తమ షాపులు బంద్‌చేసి సంఘీభావం తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ హరిలాల్, ఎంపీపీ కృష్ణనాయక్, అన్ని పార్టీల ముఖ్య నాయకులు అక్కడికి చేరుకుని సీఐకి గతంలో మరుగుదొడ్లపై జరిగిన చర్చలను వివరించారు. అయినప్పటికీ సీఐ వినకపోగా వారం రోజుల పాటు గడువు కావాలని కోరగా, గ్రామస్తులు అందుకు సరేనని ధర్నా విరమించుకున్నారు.

కరెంట్ టవరెక్కిన సర్పంచ్..

వారం గడువు తీసుకున్న తరువాత ఎవ్వరంతకు వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరుగుదొడ్ల నిర్మాణ స్థలంలో ఉన్న సిమెంట్, కంకర, ఇసుక తదితర వాటిని అక్కడి నుంచి తీసివేస్తున్న సమయంలో సీఐ అక్కడి నుంచి వెళ్తూ సర్పంచును 'నీ అంతు చూస్తా, తమాషా చేస్తున్నావా' అంటూ భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో మనస్థాపానికి గురైన సర్పంచ్ సామ్యానాయక్ బస్టాండ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ టవర్ పైకెక్కి సీఐ నన్ను అవమానించాడని టవర్‌పై నుంచి దూకేందుకు ప్రయత్నించాడు. గమనించిన ఎంపీపీ, తహసీల్దార్, గ్రామస్తులు బస్టాండ్‌కు చేరుకుని సర్పంచ్‌ను కిందికి దింపారు. సీఐతో వాగ్వివాదానికి దిగారు. దీంతో దాదాపు గంటకు పైగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్పంచు టవరెక్కిన సమయంలో కరెంట్ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు.

అకారణంగా దూషించాడు.. : సర్పంచ్

మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్న సమయంలో కొత్తకోట సీఐ సోంనారాయణసింగ్ అక్కడికి చేరుకుని అసలు విషయం తెలుసుకోకుండానే అసభ్య పదజాలంతో నున్న బెదిరించాడు. అందుకు మనస్థాపానికి గురై టవర్‌పైకి ఎక్కాను.

సామరస్యంగా చెప్పాను.. : సీఐ

బస్టాండ్ దగ్గర మరుగుదొడ్ల నిర్మాణాలపై గొడవ జరుగుతుందన్న విషయం తెలుసుకుని నేను సామరస్యంగానే సమస్యను పరిష్కారం చేయాలని వెళ్లాను. అంతేకానీ ఎవ్వరినీ దూషించలేదు.

రికార్డుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటాం : ఆర్డీవో

సర్వే, రికార్డుల ఆధారంగా మరుగుదొడ్ల నిర్మాణానికి పక్కా నిర్ణయం తీసుకుంటామని ఆర్డీవో చంద్రారెడ్డి అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్న ప్రదేశాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామస్తులు ఎవరు కూడా అపోహాలకు లోను కాకూడదన్నారు. ప్రభుత్వ రికార్డులు, సర్వే ఆధారంగా బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుదామని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలంటే ముందుగా రికార్డు, సర్వే ఆధారంగా వక్ఫ్ బోర్డు, పురావస్తు శాఖ, రెవెన్యూ, పోలీస్, ఎంపీడీవోతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. గురువారం సాయంత్రంలోగా పూర్తిగా సర్వే చేసి రికార్డులను అందజేయాలని తహసీల్దార్, సర్వేయర్ వెంకటేశ్వర్‌రెడ్డిలను ఆదేశించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.

మహిళలు సాధికారత సాధించాలి

- సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం కావాలి
- ప్రతిభగల ఉపాధ్యాయులకు సన్మానం
- వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం
- జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ శ్వేతామహంతి



రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి విద్యావిభాగం : మహిళలు అన్ని విషయాల్లో సాధికారత సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణం మెట్టుపల్లిలో ఉన్న ఎమ్మెస్సీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్షరాస్యతతోనే మార్పునకు నాంది పలుకుదామని, స్త్రీ విద్యకోసం ప్రభుత్వం 52 పాఠశాలలను ప్రారంభించిందని అన్నారు. బాలబాలికల్లో సృజనాత్మకత పెంచేందుకు పాఠశాల, కళాశాల యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. 10 సంవత్సరాల తర్వాత అమ్మాయిలు ఎలా ఉండాలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిది మాత్రమే కాదన్నారు. అమ్మాయిలకు అన్ని రకాల రక్షణ ఉన్నప్పుడు బాలికలు సాధికరత సాధించేందుకు అస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు.సావిత్రీబాయిపూలే స్ఫూర్తితో నేటి యువత నడవాలని అన్నారు. అదేవిధంగా జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతుల ప్రదానం చేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు మీనాకుమారి, వీణాదేవిలను ఆమె శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెస్సీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ నగేష్‌చం ద్ర, కరస్పాండెంట్ ఉషారాణీ, అధ్యక్షురాలు కృష్ణవేణి, అడ్వకేట్ బాలరెడ్డి, మధుకర్, సొసైటీ సహాయ కార్యదర్శి లివింగ్‌స్టన్, రిటైర్డ్ డిప్యూటీ డీఈవో భాస్కరయ్య, ఎమ్ఈవో రాఘవరెడ్డి, ఎండీ గౌస్, తదితరులు ఉన్నారు.

జైభీం సేవా సంస్థ ఆధ్వర్యంలో..

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో ఉన్న జైభీం సేవా సంస్థ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో సుశీందర్‌రావు హాజరై మహిళా ఉపాధ్యాయురాల్లను శాలువా పూలమాలతో సత్కరించారు. ఆమె జయంతిని ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించడం సముచితమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జై భీం సేవా సంస్థ కంటె నిరంజనయ్య, అంబటి స్వామి, చంద్రశేఖర్, వనపర్తి సాంస్కృతిక సారథి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్వేతామహంతి

ఆధునిక యుగానికి ఆదర్శం..

వనపర్తి రూరల్ : నేటి ఆధునిక యుగానికి ఆదర్శం సావిత్రీబాయిపూలే అని డీఈవో సుశీందరావు అన్నారు. మండల కార్యలయలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా విధ్యాధికారి సుశీందర్‌రావు, డాక్టర్ ప్రతిభతో పాటు నోడల్ అధికారి వరలక్ష్మి హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్, ప్రధనకార్యదర్శి రవిప్రసాద్‌గౌడ్, హమీద్, రామన్‌గౌడ్, తిమప్ప, శ్రీనివాసుగౌడ్, కృష్ణ, మురళీ, బాలయ్య, ప్రధానోఉపాధ్యాయులు చెన్నమ్మ, జ్యోతి, పద్మ ఉన్నారు.

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None



14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka


28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d



పెట్టెలులో జరిగిన చోరీలో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు (ఫైల్)

తాళం వేస్తే.. చోరీ తథ్యం!

వనపర్తిలో దొంగలు పడ్డారు!



వివరాలను పోలీసులకు చెబుతున్న బాధితుడు (ఫైల్)

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : దొంగల ముఠా స్వైర విహారం చేస్తున్నది. జిల్లా కేంద్రంతోపాటు చుట్టూ ఉండే ప్రాంతాల్లోనే వరుస చోరీలు చోటు చేసుకుంటున్నాయి. ముందుగా జరిగిన చోరీ ఒకటే అనుకుంటే, ఆ తర్వాత జరుగుతున్న ఘటనలు ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఏకంగా ఇండ్లకు తాళం వేసిన ప్రాంతాలనే ఎంచుకుని దొంగల ముఠా చోరీలకు పాల్పడుతున్నది. జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల పరిధిలోనే ఈ చోరీలు చోటు చేసుకున్నాయి. అందునా వారం రోజుల్లోనే మూడు దొంగతనాలు వేర్వేరు ప్రాంతాల్లో చోటు చేసుకోవడం పోలీసులకు దొంగలు పెద్ద సవాల్ విసిరినట్లైంది. గత నెల 24న పెబ్బేరులో ప్రారంభమైన చోరీల వ్యవహారం డిసెంబర్ 29న వనపర్తి, మూడో ఘటన జనవరి ఒకటిన కొత్తకోటలో చోటు చేసుకుంది.

16 ఇళ్లలో లూటీ

ఇప్పటి వరకు జరిగిన మూడు ప్రాంతాల్లోని ఘటనల్లో మొత్తం 16 ఇండ్లలో దొంగలు చోరీలు చేశారు. ఈ చోరీల్లో దాదాపు రెండున్నర లక్షల నగదుతోపాటు 21 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లిరు. పెబ్బేరులో ఓ మోటర్ సైకిల్‌ను ఎత్తుకెళ్లారు. వరుసగా జరుగుతున్న ఘటనలు చూస్తే.. నేరచరిత్ర ఉన్న సీనియర్ దొంగల ముఠాయే వీటికి పాల్పడుతున్నారన్న అంచనాలో పోలీస్ శాఖ ఉంది. అయితే పెబ్బేరులో ఆరు ఇండ్లు, వనపర్తిలో మూడు, కొత్తకోటలో ఏడు ఇండ్లలో చోరీలు జరిగాయి. వనపర్తిలో జరిగిన చోరీకి సంబంధించి ఒక నేరస్తుడు పోలీసులకు పట్టుబడగా, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదే సంఘటనలో మరో నిందితుడు పరారీలు ఉన్నట్లు సమాచారం. వనపర్తిలో జరిగిన చోరీకి సంబంధించిన విషయాలపై ఆరా తీసే ప్రయత్నం చేయగా, రూరల్ ఎస్ఐ ఎందుకు చెప్పాలి..? మీకేం అవసరమంటూ.? ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు.

పగలు, రాత్రి తేడా లేదు

ఇప్పటి వరకు ఇండ్లకు తాళాలు ఉన్న ప్రాంతాల్లో రాత్రిళ్లు మాత్రమే చోరీలు జరుగుతూ వచ్చాయి. వనపర్తిలో జరిగిన చోరీలు మాత్రం పట్టపగలే చోటు చేసుకున్నాయి. కొత్త జిల్లాగా ఏర్పాటు అయినప్పటి నుంచి చోరీలు లేకుండా పరిస్థితి మెరుగ్గానే ఉండింది. ఉన్నట్లుండి ఒక్కసారిగా దొంగల స్వైరవిహారం కొనసాగుతున్నట్లుగా తక్కువ సమయంలోనే ఎక్కువ ఇండ్లలో చోరీలు జరుగుతున్న ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.



పల్లెలకు బీటీ సోకులు!


- అద్దంలా మెరుస్తున్న రోడ్లు
- కొత్త రోడ్లతో అభివృద్ధి చెందుతున్న గ్రామాలు
- జిల్లాలో కొత్తగా మూడు ప్రాంతాల్లో రోడ్ల ఏర్పాటు
- ఆరు చోట్ల పాత రోడ్లకు మరమ్మతులు
- రూ.69.57 కోట్లతో పూర్తయిన పనులు
- మరికొన్నింటికి ప్రతిపాదనలు పంపిన ఆర్అండ్‌బీ అధికారులు
- ప్రభుత్వ తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న జోగుళాంబ గద్వాల జిల్లావాసులు

మరిన్ని రోడ్లకు ప్రతిపాదనలు

2014 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో మంజూరైన రోడ్లకు దాదాపుగా పనులు పూర్తి చేశాం. కొన్ని చోట్ల పనులు కొనసాగుతున్నాయి. కొత్తగా ఏర్పడిన మండలాలకు రోడ్లను నిర్మించాలని గ్రామస్తుల నుంచి వినతి పత్రాలు అందాయి. రాజోళి నుంచి శాంతినగర్‌కు, ఉండవెళ్లి నుంచి నేషనల్ హైవేకి రోడ్లను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు నివేధికలు పంపాం. త్వరలో మరిన్ని నూతన రోడ్లను నిర్మిస్తాం.

– ప్రవీణ్, ఆర్అండ్‌బీ అధికారి

గర్భిణులకు మేలు జరిగింది



మహిళలు గర్భిణీగా ఉన్నప్పుడు, కాన్పుల సమయంలో ప్రయాణాలు చేయడానికి 30 సంవత్సరాలుగా ఇబ్బందులు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం డబుల్ రోడ్డు వేయించిన తరువాత ప్రయాణం సులువైంది. దవఖానాకు రావడానికి ఇబ్బందులు లేవు.

– విజయలక్ష్మి, శాంతినగర్, గృహిణి



అలంపూర్ నుంచి శాంతినగర్ రోడ్డు



అలంపూర్ నుంచి అయిజకు వెళ్లే రోడ్డు

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి : సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మూడున్నర ఏళ్లలో ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మూడు నూతన రోడ్లను నిర్మించి ఆరు పాత రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి ప్రజలు సులభంగా చేరుకోవాలనే లక్ష్యంతో రోడ్ల నిర్మాణాలను చేపట్టారు. ఇందు కోసం ఆర్అండ్‌బీ శాఖకు నూతనంగా 26 కిలోమీటర్ల పొడువునా రోడ్లను చేపట్టేందుకు రూ.17.22 కోట్లు, పాత రోడ్లకు (53.7 కి.మీ) మరమ్మతులు చేసేందుకు రూ.52.35 కోట్లు కలుపుకొని మొత్తం 79.7 కి.మీ పొడువునా రోడ్లకు రూ.69.57 కోట్లను మంజూరు చేశారు.

కొత్తగా మూడు రోడ్లు

గద్వాల మండలం అనంతపూర్ నుంచి ఇటిక్యాల మండల కేంద్రానికి 11 కి.మీ. పొడవునా రూ.6.87 కోట్లతో రోడ్డు నిర్మించారు. ధరూర్ మండలంలోని పాగుంట నుంచి మూసందొడ్డి వరకు 5 కి.మీ. పొడవునా రూ.3.20 కోట్లతో రోడ్డు వేశారు. గట్టు మండలంలోని మాచర్ల నుంచి మల్లాపురంతండా వరకు 10 కి.మీ. పొడవునా రూ.7.15 కోట్లతో కొత్తగా రోడ్డును నిర్మించారు.

ఆరు రోడ్లకు మరమ్మతులు

రోడ్ల మరమ్మతులో భాగంగా ధరూర్ మండలం నుంచి జిల్లా కేంద్రానికి 6.5 కి.మీ పొడవునా రూ.8.27 కోట్లతో రోడ్డు వెడల్పు చేపట్టారు. జిల్లా కేంద్రం నుంచి నుంచి అయిజ వరకు 17.6 నుంచి 26 కి.మీ దూరంలో 8.6 కి.మీ. పొడవునా రూ.9.25 కోట్లతో రోడ్డు వెడల్పు చేపట్టారు. గద్వాల–అయిజ రోడ్డులో భాగంగా బింగిదొడ్డి నుంచి అయిజ మండల కేంద్రం వరకు మూడు కి.మీ. పొడవునా 3.6 కోట్లతో రోడ్ల వెడల్పు చేపట్టారు. అయిజ నుంచి రాజాపురం గ్రామానికి 12.4 కి.మీ. పొడవున రూ.12.75 కోట్లతో రోడ్డు వెడల్పు చేపట్టారు. ఎరిగెర, అయిజ, అల్లంపూర్‌లో 10.3 కి.మీ. నుంచి 21 కి.మీ. వరకు 10.7 కి.మి పొడవునా రూ.10.6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేశారు. ఎరిగెర, అయిజ, అల్లంపూర్‌లో 21 కి.మీ. నుంచి 27 కి.మీ. వరకు 30 కి.మీ. నుంచి 36.5 కి.మీ వరకు 12.5 కి.మీ. పొడవునా రూ.16.88 కోట్లతో రోడ్డు వెడల్పును చేపట్టారు.

స్మార్ట్‌గా ఎక్సైజ్ శాఖ



ఎక్సైజ్ శాఖకు మంజూరైన ట్యాబ్‌ను ప్రదర్శిస్తున్న సూపరింటెండెంట్ మధు (ఫైల్)

- మెరుగైన సేవలకు చర్యలు
- జోగుళాంబ గద్వాలకు మూడు ట్యాబ్‌లు మంజూరు
- కేసుల వివరాలన్నీ ట్యాబ్‌లోనే నమోదు
- నేరాల వివరాలు అందించేందుకు వాట్సప్ నంబర్లు
- ట్యాబ్‌లో సమాచారం ఆధారంగా నెలనెలా సమావేశాలు
- పర్యవేక్షణ చేయనున్న ఉన్నతాధికారులు

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ అధికారుల పనితీరును, కేసుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఉన్నతాధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనున్నారు. చేతిరాతకు చెక్ పెట్టి ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ శాఖకు ట్యాబ్‌లను అందజేశారు. జిల్లాకు మూడింటిని మంజూరు చేయగా, ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐలకు ఇప్పటికే అందజేశారు. ఈ ట్యాబ్‌లకు జియో ట్యాగింగ్ చేశారు. దీంతో రోజు వారి నమోదు చేసిన కేసులు, రిపోర్టులు, కార్యాలయ కార్యకలాపాలు, ఫిర్యాదులు, కేసులకు సంబంధించిన వివరాలు, వాటి పురోగతి నిత్యం ఆన్‌లైనలో పొందుపరిచేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

జిల్లాలో ఈఎస్‌తో పాటు సీఐ స్థాయి అధికారులకు మొదటి విడతలో మూడు ట్యాబ్‌లను అందించారు. వీటిలో రోజు వారీగా స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు, ఇతర నేరలను పూర్తిగా పొందుపరచాల్సి ఉంటుంది. కాగితాల్లో నమోదు చేసే విధానానికి స్వస్తి పలికి, ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి నెల నిర్వహించే సమావేశాల్లో ట్యాబ్‌లో ఉండే సమాచారం ఆధారంగా అధికారులు సమీక్షలు నిర్వహించనున్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

అందుబాటులోకి వాట్సప్ నంబర్

సమాజంలో జరుగుతున్న చట్ట వ్యతిరేక వ్యాపారాలను అరికట్టడంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఎక్సైజ్‌శాఖ అధికారుల నిర్ణయించారు. ఇందు కోసం కొత్తగా అధికారులకు వాట్సప్ నంబర్లు కేటాయించారు. ఈ నంబర్ల ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన నేరాలు, నాటుసారా తయారీ, బెల్లం అమ్మకాలు, కల్తీకల్లు విక్రయాలు ఇతర కార్యకలాపాలను నేరుగా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించవచ్చు. నేరానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను, సమాచారాన్ని అందించి ఫిర్యాదు చేయొచ్చు. ఇలా ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచుతూ నిందితుల ఆట కట్టిస్తామని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు.

పనిలో వేగం పెరుగుతుంది

ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల వల్ల ఎక్సైజ్ అధికారుల పనితీరులో చాలా మార్పులు రానున్నాయి. ప్రతి సమాచారాన్ని కూడా ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. అధకారులు నిర్వహించిన దాడులు, పట్టుబడిన కల్తీకల్లు, నాటుసారా, బెల్లం వంటి వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లోను నమోదు చేస్తాం. జిల్లాకు మూడు ట్యాబ్‌లను ప్రభుత్వం అందజేయగా, అవసరం ఉంటే మరిన్ని ట్యాబ్‌లను అధికారులకు అందజేస్తాం.

– మధు, ఎక్సైజ్ సూపరింటెండెంట్



ఆర్డీఎస్ రైతులకు ఊరట

అయిజ : ఆర్డీఎస్ ఆయకట్టు రైతులకు ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఆయకట్టు పరిధిలో వానాకాలం, యాసంగిలో సాగు చేసిన పంటలను కాపాడాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావులు జోక్యం చేసుకుని ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరిపి, జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టుతోపాటు ఏపీలోని కర్నూల్ జిల్లాలోని కేసీ కెనాల్ ఆయకట్టుకు జాయింట్ ఇండెంట్ ద్వారా నీటి విడుదలకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు అంగీకారానికి వచ్చాయి. బుధవారం తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఏపీ ఇరిగేషన్ మంత్రి ఉమామహేశ్వరరావుతో జాయింట్ ఇండెంట్‌కు సహకరించాలని ఫోన్ లో కోరారు. అలాగే టీఎస్ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఎస్‌కే జోషి, ఏపీ ఇరిగేషన్ సెక్రెటరీ శశిభూషన్‌తోరావుతో ఫోన్‌లో చర్చించారు. ఆర్డీఎస్, కేసీ కెనాల్ ఆయ కట్టు రైతులకు తుంగభద్ర నది నుంచి నీటి విడుదల గురించి సుధీర్ఘంగా చర్చించి నట్లు తెలిసింది. నీటి విడుదలపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ ఇచ్చిందని, ఏపీ ఇండెంట్ ఇస్తే ఇరు రాష్ట్రాల నుంచి జాయిం ట్‌గా నీటి విడుదలకు తుంగభద్ర బోర్డు చర్యలు తీసుకుంటుందని తెలంగాణ స్పెషల్ సీఎస్ ఏపీ ఇరిగేషన్ సెక్రటరీకి వివరించారు. ఉమ్మడిగా ఇండెంట్ పెట్టడం వల్ల ఇటు ఆర్డీఎస్, అటు కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు చేరుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్డీఎస్ ఆయకట్టుకు 3.5 టీఎంసీలు, ఏపీ కేసీ కెనాల్‌కు 5.65 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని వివరించారు. ఇప్ప టికే ఆర్డీఎస్ రైతాంగం నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని వెంటనే నిర్ణయం తీసుకుంటే ఇరు ప్రాంతాలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇందుకు ఏపీ అంగీకారం తెలుపడంతో నీటి విడుదలకు మార్గం సుగమమయింది. నేడో, రేపో తుంగభద్ర జలాశయం నుంచి జాయింట్ ఇండెంట్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు జాయింట్ ఇండెంట్‌కు అంగీకారం తెలిపి నీటి విడుదలకు చర్యలు తీసుకోవడంపై ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ తనగల సీతారామ్‌రెడ్డి, ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని పంటలు నష్టపోకుండా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఏపీ మంత్రి, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి జాయింట్ ఇండెంట్‌కు ఒప్పించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎంపీ కవిత, జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలకు సీతారామ్‌రెడ్డి, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం (ఫైల్)

నెరవేరిన కల!

- 30 ఏళ్లుగా మరమ్మతుకు నోచుకోని నిర్విన్-పాలెం రోడ్డు
- బీటీ రోడ్డు ఏర్పాటుకు ఏళ్లుగా వినతులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్తులు, టీఆర్ఎస్ నేతలు
- సీఎంతో సంప్రదింపులు జరిపి రూ.కోటి నిధులు మంజూరు
- సంబురంలో గ్రామస్తులు
- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల చిత్రపటాలకు పాలాభిషేకం

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం..



మా గ్రామానికి బీటీ రోడ్డు లేక 30 ఏళ్లపాటు నానా అవస్థలు పడ్డాం. రోడ్డు మంజురు కోసం గత పాలకుల చుట్టూ తిరిగి తిరిగి విసుగెత్తి పోయాం. ఈ విషయంపై ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి రూ.కోటి8లక్షలు మంజూరు చేయించారు. నిధులు మంజురు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం.

- రాములు, మాజీ సర్పంచ్

ఇబ్బందులు పడేవాళ్లం..



మా గ్రామం నుంచి పాలెం వరకు దాదాపు 4 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రోడ్డుపై బైక్‌పై వెళ్లాలంటేనే చాలా ఇబ్బందులకు గురయ్యాం. గుంతలు, మిట్టలు ఉన్న ఈ రోడ్డులో బైక్‌లు, ఆటోలు కిందపడి ప్రమాదాలకు గురయ్యాం. స్వరాష్ట్రం ఏర్పడ్డాక మా గ్రామం అభివృద్ధి చెందింది. నూతన బీటీ కోసం నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉంది. అందుకు ఎమ్మెల్యే ఆలకు ప్రత్యేక ధన్యవాదాలు.

- నరేందర్‌గౌడ్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు

అభివృద్ధికి మా రోడ్డే నిదర్శనం..



స్వరాష్ట్రం ఏర్పడితే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్న మాటకు మా గ్రామ బీటీనే నిదర్శనం. 30 ఏళ్లు అధికారులు, ప్రజాప్రతినిధులు మారినా మా రోడ్డును ఎవ్వరూ పట్టించుకోలేదు. తెలంగాణ ఏర్పడ్డాక మా గ్రామం అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. మా చిరస్థాయి కోరిక అయిన బీటీ రోడ్డు మంజురు కావడం చాలా ఆనందంగా ఉంది. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు మా గ్రామం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది.

- కుమార్, గ్రామస్తుడు


కొత్తకోట : మండలంలోని నిర్విన్ గ్రామస్తుల మూడు దశాబ్దాల కళ సాకారం కానున్నది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎందరు అధికారులు, ప్రజాప్రతినిధులు మారినా గ్రామస్తుల తలరాత మాత్రం మారలేదు. పాలెం నుంచి నిర్విన్‌కు దాదాపు 4 కిలోమీటర్ల మేర ఉన్న రహదారి గుంతలు, మిట్టలు ఉండడంతో నానా అవస్థలు పడుతూ ప్రయాణాన్ని సాగించేవారు. 30 ఏళ్ల నుంచి గ్రామానికి బీటీ లేక గ్రామస్తుల తిప్పలు చెప్పజాలనివి. గతంలో ఎంతో మంది ప్రజాప్రతినిధులకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని కుప్పలు తెప్పలుగా వినతి పత్రాలు ఇచ్చినా చెత్తకుప్పలకే పరిమితమయ్యాయి. రోడ్డు దుస్థితి గురించి స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత, ఎమ్మెల్యేగా వచ్చిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి పాలెం, నిర్విన్ గ్రామస్తులు, టీఆర్ఎస్ మండల నాయకులు తీసుకెళ్లారు.

ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే నేరుగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సంప్రదింపులు జరిపి రూ.కోటి8లక్షల నిధులు మంజూరు చేయించారు. దీంతో గ్రామస్తుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులంతా ఏకమై పాలాభిషేకం చేశారు.

మండలంలోని నిర్విన్ గ్రామం నుంచి కొత్తకోటకు వెళ్లాలంటే పాలెం మీదుగా వెళ్లాల్సిందే. ఈ మార్గం గుండా పోయేందుకు ప్రయాణికులు కంటతడి పెడుతున్నారు. ఆటోలు, మోటర్ సైకిళ్లు రోడ్డుపై ఉన్న గుంతలు, మిట్టల్లో కిందపడిన దాఖలాలు చాలా ఉన్నాయి. అలాగే రహదారికి ఇరువైపులా విపరీతమైన కంపచెట్లు పెరగడంతో మోటర్‌సైకిల్‌పై వెళ్లే వ్యక్తికి ఎదురుగా వచ్చే వ్యక్తి కనపడకపోవడంతో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. ఈ క్రమంలో బీటీ రోడ్డు మంజూరు కావడంతో గ్రామస్తుల రాకపోకలు సులువుగా జరగనున్నాయి.



గుంతలమయంగా ఉన్న నిర్విన్‌కు వెళ్లే రోడ్డు



పెబ్బేరులో జరిగిన చోరీలో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు (ఫైల్)

తాళం వేస్తే.. చోరీ తథ్యం!

వనపర్తిలో దొంగలు పడ్డారు!



వివరాలను పోలీసులకు చెబుతున్న బాధితుడు (ఫైల్)

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : దొంగల ముఠా స్వైర విహారం చేస్తున్నది. జిల్లా కేంద్రంతోపాటు చుట్టూ ఉండే ప్రాంతాల్లోనే వరుస చోరీలు చోటు చేసుకుంటున్నాయి. ముందుగా జరిగిన చోరీ ఒకటే అనుకుంటే, ఆ తర్వాత జరుగుతున్న ఘటనలు ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఏకంగా ఇండ్లకు తాళం వేసిన ప్రాంతాలనే ఎంచుకుని దొంగల ముఠా చోరీలకు పాల్పడుతున్నది. జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల పరిధిలోనే ఈ చోరీలు చోటు చేసుకున్నాయి. అందునా వారం రోజుల్లోనే మూడు దొంగతనాలు వేర్వేరు ప్రాంతాల్లో చోటు చేసుకోవడం పోలీసులకు దొంగలు పెద్ద సవాల్ విసిరినట్లైంది. గత నెల 24న పెబ్బేరులో ప్రారంభమైన చోరీల వ్యవహారం డిసెంబర్ 29న వనపర్తి, మూడో ఘటన జనవరి ఒకటిన కొత్తకోటలో చోటు చేసుకుంది.

16 ఇళ్లలో లూటీ

ఇప్పటి వరకు జరిగిన మూడు ప్రాంతాల్లోని ఘటనల్లో మొత్తం 16 ఇండ్లలో దొంగలు చోరీలు చేశారు. ఈ చోరీల్లో దాదాపు రెండున్నర లక్షల నగదుతోపాటు 21 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లిరు. పెబ్బేరులో ఓ మోటర్ సైకిల్‌ను ఎత్తుకెళ్లారు. వరుసగా జరుగుతున్న ఘటనలు చూస్తే.. నేరచరిత్ర ఉన్న సీనియర్ దొంగల ముఠాయే వీటికి పాల్పడుతున్నారన్న అంచనాలో పోలీస్ శాఖ ఉంది. అయితే పెబ్బేరులో ఆరు ఇండ్లు, వనపర్తిలో మూడు, కొత్తకోటలో ఏడు ఇండ్లలో చోరీలు జరిగాయి. వనపర్తిలో జరిగిన చోరీకి సంబంధించి ఒక నేరస్తుడు పోలీసులకు పట్టుబడగా, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదే సంఘటనలో మరో నిందితుడు పరారీలు ఉన్నట్లు సమాచారం. వనపర్తిలో జరిగిన చోరీకి సంబంధించిన విషయాలపై ఆరా తీసే ప్రయత్నం చేయగా, రూరల్ ఎస్ఐ ఎందుకు చెప్పాలి..? మీకేం అవసరమంటూ.? ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు.

పగలు, రాత్రి తేడా లేదు

ఇప్పటి వరకు ఇండ్లకు తాళాలు ఉన్న ప్రాంతాల్లో రాత్రిళ్లు మాత్రమే చోరీలు జరుగుతూ వచ్చాయి. వనపర్తిలో జరిగిన చోరీలు మాత్రం పట్టపగలే చోటు చేసుకున్నాయి. కొత్త జిల్లాగా ఏర్పాటు అయినప్పటి నుంచి చోరీలు లేకుండా పరిస్థితి మెరుగ్గానే ఉండింది. ఉన్నట్లుండి ఒక్కసారిగా దొంగల స్వైరవిహారం కొనసాగుతున్నట్లుగా తక్కువ సమయంలోనే ఎక్కువ ఇండ్లలో చోరీలు జరుగుతున్న ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.



పల్లెలకు బీటీ సోకులు!


- అద్దంలా మెరుస్తున్న రోడ్లు
- కొత్త రోడ్లతో అభివృద్ధి చెందుతున్న గ్రామాలు
- జిల్లాలో కొత్తగా మూడు ప్రాంతాల్లో రోడ్ల ఏర్పాటు
- ఆరు చోట్ల పాత రోడ్లకు మరమ్మతులు
- రూ.69.57 కోట్లతో పూర్తయిన పనులు
- మరికొన్నింటికి ప్రతిపాదనలు పంపిన ఆర్‌అండ్‌బీ అధికారులు
- ప్రభుత్వ తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న జోగుళాంబ గద్వాల జిల్లావాసులు

మరిన్ని రోడ్లకు ప్రతిపాదనలు

2014 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో మంజూరైన రోడ్లకు దాదాపుగా పనులు పూర్తి చేశాం. కొన్ని చోట్ల పనులు కొనసాగుతున్నాయి. కొత్తగా ఏర్పడిన మండలాలకు రోడ్లను నిర్మించాలని గ్రామస్తుల నుంచి వినతి పత్రాలు అందాయి. రాజోళి నుంచి శాంతినగర్‌కు, ఉండవెళ్లి నుంచి నేషనల్ హైవేకి రోడ్లను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. త్వరలో మరిన్ని నూతన రోడ్లను నిర్మిస్తాం.

– ప్రవీణ్, ఆర్‌అండ్‌బీ అధికారి

గర్భిణులకు మేలు జరిగింది



మహిళలు గర్భిణీగా ఉన్నప్పుడు, కాన్పుల సమయంలో ప్రయాణాలు చేయడానికి 30 సంవత్సరాలుగా ఇబ్బందులు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం డబుల్ రోడ్డు వేయించిన తరువాత ప్రయాణం సులువైంది. దవఖానాకు రావడానికి ఇబ్బందులు లేవు.

– విజయలక్ష్మి, శాంతినగర్, గృహిణి



అలంపూర్ నుంచి శాంతినగర్ రోడ్డు

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి : సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మూడున్నర ఏళ్లలో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మూడు నూతన రోడ్లను నిర్మించి ఆరు పాత రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి ప్రజలు సులభంగా చేరుకోవాలనే లక్ష్యంతో రోడ్ల నిర్మాణాలను చేపట్టారు. ఇందు కోసం ఆర్‌అండ్‌బీ శాఖకు నూతనంగా 26 కిలోమీటర్ల పొడువునా రోడ్లను చేపట్టేందుకు రూ.17.22 కోట్లు, పాత రోడ్లకు (53.7 కి.మీ) మరమ్మతులు చేసేందుకు రూ.52.35 కోట్లు కలుపుకొని మొత్తం 79.7 కి.మీ పొడువునా రోడ్లకు రూ.69.57 కోట్లను మంజూరు చేశారు.



అలంపూర్ నుంచి అయిజకు వెళ్లే రోడ్డు

కొత్తగా మూడు రోడ్లు

గద్వాల మండలం అనంతపూర్ నుంచి ఇటిక్యాల మండల కేంద్రానికి 11 కి.మీ. పొడవునా రూ.6.87 కోట్లతో రోడ్డు నిర్మించారు. ధరూర్ మండలంలోని పాగుంట నుంచి మూసందొడ్డి వరకు 5 కి.మీ. పొడవునా రూ.3.20 కోట్లతో రోడ్డు వేశారు. గట్టు మండలంలోని మాచర్ల నుంచి మల్లాపురంతండా వరకు 10 కి.మీ. పొడవునా రూ.7.15 కోట్లతో కొత్తగా రోడ్డును నిర్మించారు.

ఆరు రోడ్లకు మరమ్మతులు

రోడ్ల మరమ్మతులో భాగంగా ధరూర్ మండలం నుంచి జిల్లా కేంద్రానికి 6.5 కి.మీ పొడవునా రూ.8.27 కోట్లతో రోడ్డు వెడల్పు చేపట్టారు. జిల్లా కేంద్రం నుంచి నుంచి అయిజ వరకు 17.6 నుంచి 26 కి.మీ దూరంలో 8.6 కి.మీ. పొడవునా రూ.9.25 కోట్లతో రోడ్డు వెడల్పు చేపట్టారు. గద్వాల–అయిజ రోడ్డులో భాగంగా బింగిదొడ్డి నుంచి అయిజ మండల కేంద్రం వరకు మూడు కి.మీ. పొడవునా 3.6 కోట్లతో రోడ్ల వెడల్పు చేపట్టారు. అయిజ నుంచి రాజాపురం గ్రామానికి 12.4 కి.మీ. పొడవున రూ.12.75 కోట్లతో రోడ్డు వెడల్పు చేపట్టారు. ఎరిగెర, అయిజ, అల్లంపూర్‌లో 10.3 కి.మీ. నుంచి 21 కి.మీ. వరకు 10.7 కి.మి పొడవునా రూ.10.6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేశారు. ఎరిగెర, అయిజ, అల్లంపూర్‌లో 21 కి.మీ. నుంచి 27 కి.మీ. వరకు 30 కి.మీ. నుంచి 36.5 కి.మీ వరకు 12.5 కి.మీ. పొడవునా రూ.16.88 కోట్లతో రోడ్డు వెడల్పును చేపట్టారు.

స్మార్ట్‌గా ఎక్సైజ్ శాఖ



ఎక్సైజ్ శాఖకు మంజూరైన ట్యాబ్‌ను ప్రదర్శిస్తున్న సూపరింటెండెంట్ మధు (ఫైల్)

- మెరుగైన సేవలకు చర్యలు
- జోగుళాంబ గద్వాలకు మూడు ట్యాబ్‌లు మంజూరు
- కేసుల వివరాలన్నీ ట్యాబ్‌లోనే నమోదు
- నేరాల వివరాలు అందించేందుకు వాట్సప్ నంబర్లు
- ట్యాబ్‌లో సమాచారం ఆధారంగా నెలనెలా సమావేశాలు
- పర్యవేక్షణ చేయనున్న ఉన్నతాధికారులు

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ అధికారుల పనితీరును, కేసుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఉన్నతాధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనున్నారు. చేతిరాతకు చెక్ పెట్టి ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ శాఖకు ట్యాబ్‌లను అందజేశారు. జిల్లాకు మూడింటిని మంజూరు చేయగా, ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐలకు ఇప్పటికే అందజేశారు. ఈ ట్యాబ్‌లకు జియో ట్యాగింగ్ చేశారు. దీంతో రోజు వారి నమోదు చేసిన కేసులు, రిపోర్టులు, కార్యాలయ కార్యకలాపాలు, ఫిర్యాదులు, కేసులకు సంబంధించిన వివరాలు, వాటి పురోగతి నిత్యం ఆన్‌లైన్‌లో పొందుపరిచేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

జిల్లాలో ఈఎస్‌తో పాటు సీఐ స్థాయి అధికారులకు మొదటి విడతలో మూడు ట్యాబ్‌లను అందించారు. వీటిలో రోజు వారీగా స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు, ఇతర నేరలను పూర్తిగా పొందుపరచాల్సి ఉంటుంది. కాగితాల్లో నమోదు చేసే విధానానికి స్వస్తి పలికి, ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి నెల నిర్వహించే సమావేశాల్లో ట్యాబ్‌లో ఉండే సమాచారం ఆధారంగా అధికారులు సమీక్షలు నిర్వహించనున్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

అందుబాటులోకి వాట్సప్ నంబర్

సమాజంలో జరుగుతున్న చట్ట వ్యతిరేక వ్యాపారాలను అరికట్టడంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఎక్సైజ్‌శాఖ అధికారుల నిర్ణయించారు. ఇందు కోసం కొత్తగా అధికారులకు వాట్సప్ నంబర్లు కేటాయించారు. ఈ నంబర్ల ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన నేరాలు, నాటుసారా తయారీ, బెల్లం అమ్మకాలు, కల్తీకల్లు విక్రయాలు ఇతర కార్యకలాపాలను నేరుగా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించవచ్చు. నేరానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను, సమాచారాన్ని అందించి ఫిర్యాదు చేయొచ్చు. ఇలా ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచుతూ నిందితుల ఆట కట్టిస్తామని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు.

పనిలో వేగం పెరుగుతుంది

ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల వల్ల ఎక్సైజ్ అధికారుల పనితీరులో చాలా మార్పులు రానున్నాయి. ప్రతి సమాచారాన్ని కూడా ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. అధకారులు నిర్వహించిన దాడులు, పట్టుబడిన కల్తీ కల్లు, నాటుసారా, బెల్లం వంటి వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లోను నమోదు చేస్తాం. జిల్లాకు మూడు ట్యాబ్‌లను ప్రభుత్వం అందజేయగా, అవసరం ఉంటే మరిన్ని ట్యాబ్‌లను అధికారులకు అందజేస్తాం.

– మధు, ఎక్సైజ్ సూపరింటెండెంట్



ఆర్డీఎస్ రైతులకు ఊరట

అయిజ : ఆర్డీఎస్ ఆయకట్టు రైతులకు ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఆయకట్టు పరిధిలో వానాకాలం, యాసంగిలో సాగు చేసిన పంటలను కాపాడాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావులు జోక్యం చేసుకుని ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరిపి, జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టుతోపాటు ఏపీలోని కర్నూల్ జిల్లాలోని కేసీ కెనాల్ ఆయకట్టుకు జాయింట్ ఇండెంట్ ద్వారా నీటి విడుదలకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు అంగీకారానికి వచ్చాయి. బుధవారం తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఏపీ ఇరిగేషన్ మంత్రి ఉమామహేశ్వరరావుతో జాయింట్ ఇండెంట్‌కు సహకరించాలని ఫోన్ లో కోరారు. అలాగే టీఎస్ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఎస్‌కే జోషి, ఏపీ ఇరిగేషన్ సెక్రెటరీ శశిభూషన్‌తోరావుతో ఫోన్‌లో చర్చించారు. ఆర్డీఎస్, కేసీ కెనాల్ ఆయ కట్టు రైతులకు తుంగభద్ర నది నుంచి నీటి విడుదల గురించి సుధీర్ఘంగా చర్చించి నట్లు తెలిసింది. నీటి విడుదలపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ ఇచ్చిందని, ఏపీ ఇండెంట్ ఇస్తే ఇరు రాష్ట్రాల నుంచి జాయింట్‌గా నీటి విడుదలకు తుంగభద్ర బోర్డు చర్యలు తీసుకుంటుందని తెలంగాణ స్పెషల్ సీఎస్ ఏపీ ఇరిగేషన్ సెక్రెటరీకి వివరించారు. ఉమ్మడిగా ఇండెంట్ పెట్టడం వల్ల ఇటు ఆర్డీఎస్, అటు కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు చేరుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్డీఎస్ ఆయకట్టుకు 3.5 టీఎంసీలు, ఏపీ కేసీ కెనాల్‌కు 5.65 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని వివరించారు. ఇప్పటికే ఆర్డీఎస్ రైతాంగం నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని వెంటనే నిర్ణయం తీసుకుంటే ఇరు ప్రాంతాలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇందుకు ఏపీ అంగీకారం తెలుపడంతో నీటి విడుదలకు మార్గం సుగమమయింది. నేడో, రేపో తుంగభద్ర జలాశయం నుంచి జాయింట్ ఇండెంట్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు జాయింట్ ఇండెంట్‌కు అంగీకారం తెలిపి నీటి విడుదలకు చర్యలు తీసుకోవడంపై ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ తనగల సీతారామ్‌రెడ్డి, ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని పంటలు నష్టపోకుండా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఏపీ మంత్రి, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి జాయింట్ ఇండెంట్‌కు ఒప్పించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎంపీ కవిత, జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలకు సీతారామ్‌రెడ్డి, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం (ఫైల్)

నెరవేరిన కల!

- 30 ఏళ్లుగా మరమ్మతుకు నోచుకోని నిర్విన్-పాలెం రోడ్డు
- బీటీ రోడ్డు ఏర్పాటుకు ఏళ్లుగా వినతులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్తులు, టీఆర్‌ఎస్ నేతలు
- సీఎంతో సంప్రదింపులు జరిపి రూ.కోటి నిధులు మంజూరు
- సంబురంలో గ్రామస్తులు
- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల చిత్రపటాలకు పాలాభిషేకం

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం..



మా గ్రామానికి బీటీ రోడ్డు లేక 30 ఏళ్లపాటు నానా అవస్థలు పడ్డాం. రోడ్డు మంజురు కోసం గత పాలకుల చుట్టూ తిరిగి తిరిగి విసుగెత్తి పోయాం. ఈ విషయంపై ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి రూ.కోటి8లక్షలు మంజూరు చేయించారు. నిధులు మంజురు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం.

- రాములు, మాజీ సర్పంచ్

ఇబ్బందులు పడేవాళ్లం..



మా గ్రామం నుంచి పాలెం వరకు దాదాపు 4 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రోడ్డుపై బైక్‌పై వెళ్లాలంటేనే చాలా ఇబ్బందులకు గురయ్యాం. గుంతలు, మిట్టలు ఉన్న ఈ రోడ్డులో బైక్‌లు, ఆటోలు కింద పడి ప్రమాదాలకు గురయ్యాం. స్వరాష్ట్రం ఏర్పడ్డాక మా గ్రామం అభివృద్ధి చెందింది. నూతన బీటీ కోసం నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉంది. అందుకు ఎమ్మెల్యే ఆలకు ప్రత్యేక ధన్యవాదాలు.

- నరేందర్‌గౌడ్, టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు

అభివృద్ధికి మా రోడ్డే నిదర్శనం..



స్వరాష్ట్రం ఏర్పడితే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్న మాటకు మా గ్రామ బీటీనే నిదర్శనం. 30 ఏళ్లు అధికారులు, ప్రజాప్రతినిధులు మారినా మా రోడ్డును ఎవ్వరూ పట్టించుకోలేదు. తెలంగాణ ఏర్పడ్డాక మా గ్రామం అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. మా చిరస్థాయి కోరిక అయిన బీటీ రోడ్డు మంజురు కావడం చాలా ఆనందంగా ఉంది. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు మా గ్రామం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది.

- కుమార్, గ్రామస్తుడు

కొత్తకోట : మండలంలోని నిర్విన్ గ్రామస్తుల మూడు దశాబ్దాల కళ సాకారం కానున్నది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎందరు అధికారులు, ప్రజాప్రతినిధులు మారినా గ్రామస్తుల తలరాత మాత్రం మారలేదు. పాలెం నుంచి నిర్వీన్‌కు దాదాపు 4 కిలోమీటర్ల మేర ఉన్న రహదారి గుంతలు, మిట్టలు ఉండడంతో నానా అవస్థలు పడుతూ ప్రయాణాన్ని సాగించేవారు. 30 ఏళ్ల నుంచి గ్రామానికి బీటీ లేక గ్రామస్తుల తిప్పలు చెప్పజాలనివి. గతంలో ఎంతో మంది ప్రజాప్రతినిధులకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని కుప్పలు తెప్పలుగా వినతి పత్రాలు ఇచ్చినా చెత్త కుప్పలకే పరిమితమయ్యాయి. రోడ్డు దుస్థితి గురించి స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత, ఎమ్మెల్యేగా వచ్చిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి పాలెం, నిర్విన్ గ్రామస్తులు, టీఆర్‌ఎస్ మండల నాయకులు తీసుకెళ్లారు.

ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే నేరుగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సంప్రదింపులు జరిపి రూ.కోటి8లక్షల నిధులు మంజూరు చేయించారు. దీంతో గ్రామస్తుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులంతా ఏకమై పాలాభిషేకం చేశారు.

మండలంలోని నిర్విన్ గ్రామం నుంచి కొత్తకోటకు వెళ్లాలంటే పాలెం మీదుగా వెళ్లాల్సిందే. ఈ మార్గం గుండా పోయేందుకు ప్రయాణికులు కంటతడి పెడుతున్నారు. ఆటోలు, మోటర్ సైకిళ్లు రోడ్డుపై ఉన్న గుంతలు, మిట్టల్లో కిందపడిన దాఖలాలు చాలా ఉన్నాయి. అలాగే రహదారికి ఇరువైపులా విపరీతమైన కంపచెట్లు పెరగడంతో మోటర్‌సైకిల్‌పై వెళ్లే వ్యక్తికి ఎదురుగా వచ్చే వ్యక్తి కనపడకపోవడంతో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. ఈ క్రమంలో బీటీ రోడ్డు మంజూరు కావడంతో గ్రామస్తుల రాకపోకలు సులువుగా జరగనున్నాయి.



గుంతలమయంగా ఉన్న నిర్విన్‌కు వెళ్లే రోడ్డు

వనపర్తి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నాగం తిరుపతిరెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి, నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రంలోని జమ్మిచెట్టు దగ్గర నాగం తిరుపతిరెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌లను బుధవారం యువసేన నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కాలనీవాసులకు క్యాలెండర్‌లను అందజేశారు. కార్యక్రమంలో నాగం తిరుపతిరెడ్డి యువసేన నాయకులు నరేందర్, రవి, ఆంజనేయులు, రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్తున్న దృశ్యం

'మాకూ పింఛన్ ఇప్పించండి'

వనపర్తి టౌన్ : డప్పు, చెప్పులు కుట్టే వృత్తిదారులకు రూ.2 వేలు పింఛన్ ఇవ్వాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవంతు డిమాండ్ చేశారు. బుధవారం వారు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తాతల కాలం నుంచి గ్రామాల్లోని వృత్తినే నమ్ముకుని ప్రతి శుభకార్యాల్లో డప్పులు వాయిస్తూ, చెప్పులు కుడుతూ జీవిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ స్పందించి పింఛన్లు ఇవ్వాలని కోరారు. అనంతరం ధర్నా నుంచి డప్పులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కురుమూర్తి, ఏసయ్య, రాముడు, మల్లయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధి కోసమే..

పాఠశాలల యాజమాన్య కమిటీలు

వనపర్తి విద్యావిభాగం : ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్య కమిటీలను బలోపేతం చేయాలని పీఏఎమ్‌వో అధికారి గణేష్, జీసీడీవో వసంతలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, మండల కమిటీ సభ్యులకు పాఠశాలల యాజమాన్య కమిటీల నిర్వహణపై శిక్షణ తరగతులను నిర్వహించారు. కమిటీలను బలోపేతం చేస్తేనే విద్యార్థులకు నాణ్యవంతమైన బోధన, ఆహార, మౌలిక సదుపాయాలు మెరుగు పడుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు చట్టంపై సమగ్ర అవగాహన ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పాఠశాలలో యాజమాన్య కమిటీలతో హెచ్‌ఎంలు సమావేశాలు నిర్వహించుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు జాతీయ పండుగలు, సహపాఠ్య కార్యక్రమాలు మరింత చురుకుగా సాగేందుకు కమిటీలు దోహదపడుతాయన్నారు. యాజమాన్య కమిటీ ఎన్నిక, నియామవళి, కమిటీ నిబంధనలపై కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్పీలు విజయ్‌కుమార్, శంకరయ్య, పీఏఎమ్‌వో చంద్రశేఖర్, బాలవర్ధన్, హెచ్‌ఎంలు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్పీ శంకరయ్య







ఖిల్లాఘణపురం : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం.., వనపర్తి సాంస్కృతికం : తెలంగాణ జాగృతి నాయకుల ఆధ్వర్యంలో.., నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినిలు

తొలి మహిళా ఉపాధ్యాయినికి నివాళి

వనపర్తి సాంస్కృతికం : సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని తెలంగాణ జాగృతి జిల్లా కో కన్వీనర్ వెంకటేష్ అన్నారు. సావిత్రిబాయి 187వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లాలోని ఆయా మండలాల్లో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే మహారాష్ట్ర జిల్లాలోని నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3వ తేదీన జన్మించిందన్నారు. తన 9వ ఏటనే 12 ఏండ్ల జ్యోతి రావు పూలేతో వివాహం జరిగిందని గుర్తు చేశారు. జ్యోతి రావు పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయ్యిందన్నారు. అట్టడుగు వర్గాల మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో వాటిని ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలను ప్రారంభించి 1848న దేశంలో బహుజనులకు చదువు నేర్పించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సభ్యులు సాయిలీల, భీమేష్, విజయ్ కుమార్, రాహుల్, నవీన్, రాధ, మహేశ్వరి తదితరులు ఉన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఉమాదేవి తోటి ఉపాధ్యాయినులతో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ చంద్ర, నాయకులు యాదగిరి, నరేందర్, రాజేష్, చంద్రకాంత్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

వనపర్తి క్రైం : తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్య వేదిక వనపర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 7వ వార్డులో పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కురుమయ్య పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ సభ్యుడు ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలోనే మహిళలకు చదువు నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయినిగా చరిత్రలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో టీ మాస్ నాయకులు మదన్, గోపాలకృష్ణ, రాములు, నాగరాజు, రాములు, మన్యం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో..

వనపర్తి రూరల్ : మండలంలోని పెద్దగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ఎంతవసరం అనే విషయంపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దిలేటి, కృష్ణ, గోపాల్, లావణ్య, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కడుకుంట్ల గ్రామసభలో సర్పంచ్ మాధవి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీరు, శానిటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి, ఇంటి పన్నులు, ఎల్ఈడీ బల్బులు, మోరీలను నిర్మించుటకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాంచందర్ యాదవ్, దేవేంద్రం, వార్డుమెంబర్ శ్రీనివాసులు, వెంకటేష్, ఆంజనేయులు తదితరులున్నారు.



వనపర్తి క్రైం : మాట్లాడుతున్న టీ మాస్ ఫోరం సభ్యుడు ఆంజనేయులు



పెద్దమందడి : దొడగుంటపల్లి పాఠశాలలో..

ఖిల్లాలో..

ఖిల్లాఘణపురం : మండలంలోని ఉన్నత పాఠశాలు, కస్తూర్బా తెలుగు మీడియం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి, గ్రామ యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివరాజు, సరిత, విజయలక్ష్మి, వాసంతి, అనురాధ, జ్యోతి, గ్రామస్తులు గోపి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, ఉపన్యాస పోటీలు..

గోపాల్‌పేట : మండలంలోని పలు పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపాల్‌పేట ఉన్నత పాఠశాల, తాడిపర్తిలో స్వేరోస్ ఆధ్వర్యంలో, పొల్కెపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో నివాళులర్పించారు. పొల్కెపహాడ్‌లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. వ్యాసరచనలో శైలజ, సుమతి, వరలక్ష్మీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ఉపన్యాసంలో సుమతి, శ్రీనివాస్‌రెడ్డి, రమాదేవి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, హెచ్‌ఎం శివరాజు, ఉపాధ్యాయులు సువర్ణ, నిర్మల, చంద్రజ్యోతి, రాధ, శివశంకర్, రత్నకుమార్, ఉమామహేశ్వర్‌రెడ్డి, సునిత, రవికుమార్, రాములు, చంద్రయ్య, కవిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

దొడగుంటపల్లిలో..

పెద్దమందడి : మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలని, స్త్రీ విద్య కోసం ఎంతోకృషి చేసిందని గుర్తుచేశారు. ఆమె ఆశయాలను విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్, రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, జ్యోతి, గ్రామస్తులు, చెన్నయ్య, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.



జాగృతి విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్వేతామహంతి



మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో రిలే నిరహార దీక్షలను చేపడుతున్న దృశ్యం

వృద్ధులకు కళ్లజోళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే



సేవ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

వనపర్తి రూరల్ : ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ప్రముఖులు ముందుకు రావాలని ఎమ్మెల్యే చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలో పరవస్తు క్రియేటివ్, రేడియంట్ పాఠశాల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు గ్రామాల్లోని పేదలకు వైద్యసేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జానకి, కోఆప్షన్ మెంబరు ఇసాక్, నాయకులు బుచ్చిబాబు, కొండన్న, పాఠశాల యాజమాన్యం కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

గోపాల్‌పేట : రేవల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డిని కలిసినట్లు టీఆర్ఎస్ మండల నాయకులు బోరెల్లి భీమయ్య తెలిపారు. ఈ సం దర్భంగా నిరంజన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో కేఎల్ఐ నీటితో చెరువులు, కుంటలు నింపేందుకు అహర్నిలు కృషి చేసి, రైతులకు సాగు నీటిని అందించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపినట్లు భీమయ్య చెప్పారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న భీమయ్య

టీపీఆర్‌టీయూ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



వనపర్తి విద్యావిభాగం : ఉపాధ్యాయుల చక్కని నడవడికకు, విజయాలకు, వృత్తికి మార్గదర్శిగా డైరీ ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. బుధవారం ఆమె తన ఛాంబర్‌లో టీపీఆర్‌టీయూ డైరీని ఆవిష్కరించారు.

వివక్ష లేని సమాజానికి కృషి చేయాలి

వనపర్తి టౌన్ : స్త్రీ వివక్ష , అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి.లక్ష్మయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెనుగు మత్స్యకారుల సంఘం భవనంలో సావిత్రీబాయి పూలే 187 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెనుగు మత్స్యకారుల సంఘం జిల్లా నాయకులు కంచెరవి, చంద్రమౌళి, ఎర్రమన్నెం, లీలావతి తదితరులు పాల్గొన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో టీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, జేఏసీ చైర్మన్ రాజరాం ప్రకాష్‌ల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు బాబుగౌడ్, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, టీఎన్‌జీవో ఉపాధ్యక్షుడు రాజు, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య

ఏఎన్ఎంలకు ఆన్‌లైన్‌పై శిక్షణ

గోపాల్‌పేట : వైద్యశాఖకు సంబంధించి ప్రతి కార్యక్రమాన్ని ఆన్‌లైన్ చేయడానికి ఏఎన్ఎంలకు బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో టీవోటీ సాయిరెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలలో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల వివరాలు, జనన మరణ వివరాలను ల్యాప్‌టాప్ ద్వారా ఆన్‌లైన్ చేయు విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా చూయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రికార్డుల ద్వారా వివరాలు పంపించేవారని, దాని ద్వారా అధికారులకు చేర వేసేందుకు సమయం పట్టేదన్నారు. ప్రతి ఏఎన్ఎంకు బీఎస్ఎన్ఎల్ నెట్‌తో ల్యాప్ టాప్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విష్ణువర్ధన్‌గౌడ్, పీహెచ్ఎన్ మానిక్యమ్మ, సూపర్‌వైజర్ నిరంజన్, టీవోటీ శివకుమార్, అరుణ్, డీఈవోలు రాములు, గోపాల్‌రెడ్డి, రాజేందర్, భూషణ్, భాగ్యమ్మ, మండల మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మంత్రి జూపల్లి



ఎత్తం కృష్ణయ్యను పరామర్శిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల : వారం కిందట బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైన టీఆర్ఎస్ మండల నాయకుడు ఎత్తం కృష్ణయ్యను పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ చైర్మన్ రాంచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ బాలస్వామి, వెంకటస్వామి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలను రూపుమాపాలి



ధరూర్ : సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులు గౌడ్

- ప్రతి బాలిక చదువుకోవాలి
- సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్
- ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ధరూర్ : సామాజిక రుగ్మతలు రూపుమాపాలంటే ప్రతి బాలిక ఉన్నత చదువులు చదవాలని బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులగౌడ్, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ధరూర్ బీసీ బాలుర వసతి గృహం ఆవరణలో నడిగడ్డ యువత ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే 186వ జయంతి వేడుకలను జిల్లా అధ్యక్షుడు చక్రాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యుడు, జడ్పీ చైర్మన్, గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవమ్మ, జడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ నేతలు గట్టు తిమ్మప్ప ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యుడు, జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అగ్రవర్ణాల అవమానాలను తట్టుకుంటూ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ప్రతి బాలిక చదువుకొని, రాజకీయ చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. బాలికల అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని వారు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నడిగడ్డ యువత నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు మార్లబీడు వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కృష్ణ, ఎంపీడీవో నర్సింహనాయుడు, తహసీల్దార్ సుబ్రమణ్యం, అచ్చనగౌడు, యువత నాయకులు పవన్‌కుమార్, శ్రీధర్, లింగయ్య, కురువ భాస్కర్, శ్రీనివాసశెట్టి, సురేష్, శ్రీనివాసులు, బాలరాజు నాయుడు, నర్సింహులు పాల్గొన్నారు



ధరూర్ : జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండారి బాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న దేవరాజు

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

గద్వాల న్యూటౌన్ : దేశంలోనే మహిళా విద్యా వ్యాప్తి కోసం అవిరళ కృషి చేసిన సావిత్రీబాయి పూలేను సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గద్వాల సీఐ కార్యాలయ రైటర్ దేవరాజ్ పేర్కొన్నారు. బుధవారం స్వేరోస్ ఆధ్వర్యంలో గద్వాల మండలంలోని జమ్మిచేడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి భాయి పూలే 187 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సావిత్రీబాయి చిత్ర పటానికి పాఠశాల హెచ్ఎం స్వర్ణలత, దేవరాజ్, స్వేరోస్ సంఘ సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవరాజు మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన గొప్ప మహిళా విద్యావేత్త, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అన్నారు. నాటి కాలంలోనే ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని తాను నమ్మిన సిద్ధాంతాలతో మహిళలల కోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి స్త్రీ విద్యా వ్యాప్తిని చాటిందన్నారు. నాడు ఆమె అంతటి సాహసం చేయడం వల్లే నేడు ఎంతో మంది మహిళలలు విద్యలో గొప్ప ప్రావీణ్యం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. సావిత్రిబాయి పూలే అడుగు జాడల్లో నడిచి ఆమె ఆశయాలను విద్యార్థినులు నెరవేర్చాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థినులు హెచ్ఎం స్వర్ణలత, మహిళా ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వేరోస్ సంఘం సభ్యులు యేసు, నర్సింహులు, అనిల్, వరకుమార్, బీసన్న, హెమర్చ్, రాజు, రాజన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న జాగృతి నాయకులు

సావిత్రీబాయిపూలే ఆశయాలను
కొనసాగిద్దాం

జాగృతి ఆధ్వర్యంలో ..

జిల్లా కేంద్రంలోని నవోదయ జూనియర్ కళాశాలలో బుధవారం జాగృతి జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విశాల్, సాయిసవరణ్, హనీఫ్, సుధాకర్, రాములునాయుడు, నర్సమ్మ, రాజు యాదశ్, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.

గద్వాల అర్బన్ : మొట్ట మొదటి సారి మహిళా విద్యాభివృద్ధి కృషి చేసిన సావిత్రీ బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు జ్యోతి కోరారు. బుధవారం సావిత్రీ బాయిపూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలోని ఆడిటోరియంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రీబాయి జయంతిని కేంద్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాఫర్ ఉన్నీసా, విజయ్‌కుమార్, భవాని, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి జయంతి సభలో మాట్లాడుతున్న చైతన్య మహిళా సంఘం నాయకురాలు జ్యోతి

మరుగుదొడ్డి తప్పనిసరి

- పల్లెవికాసం కార్యక్రమంలో అధికారులు



పల్లెవికాసంలో మాట్లాడుతున్న ఈవోపీఆర్‌డీ రవీందర్

కేటీదొడ్డి : గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణం చాలా అవసరమని మండల ప్రత్యేకాధికారి ప్రసాద్‌రావు అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం సర్పంచ్ మానస సంజీవులు అధ్యక్షతన పల్లెవికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు తొందరగా నిర్మించుకుని బహిరంగ మల విసర్జన మానుకోవాలని కోరారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడ వేయ్యకుండా ఉండాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాడం మన బాధ్యత కావాలని పిలుపునిచ్చారు. ఈవో పీఆర్‌డీ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున గ్రామానికి 166 మరుగు దొడ్లు మంజూరయ్యాయని, వాటిని తొందరగా పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి కరుణశ్రీ, ఆర్ఐ రాజేష్, పంచాయతీ సెక్రటరీ గోపాల్‌నాయక్, టెక్నికల్ అఫీసర్, ఏఎన్ఎం, ఫీల్డ్‌అఫీసర్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాది రైతు పక్షపాతి ప్రభుత్వం

- కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభంలో జడ్పీచైర్మన్ భాస్కర్



కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ భాస్కర్

గద్వాల, నమస్తేతెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటూ రైతుల కష్టాలు తొలగించేందుకు అనేక పథకాలు చేపట్టిందని జిల్లా పరిషత్‌చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా వ్యవసాయమార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తాము పండించిన కందులకు తేమశాతం 12ఉంటే రూ.5450 మద్ధతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. రైతులు తమ కందులను అమ్మిన వెంటనే అధికారులకు తమ ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటుబ్యాంక్ ఖాతా నంబర్ ఇవ్వాలని, వారం రోజుల్లో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తారని చెప్పారు. రైతులు దళారులకు కందులను తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. రైతులకు 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైదని చెప్పారు.వచ్చే మే నెల నుంచి రైతులకు వ్యవసాయ పెట్టుబడి కై పంటకు ఎకరాకు రూ.4వేలు చొప్పున రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. కల్యాణలక్ష్మి, మిషన్‌భగీరథ, మిషన్ కాకాతీయ, పేద విద్యార్థుల కోసం గురుకులాలు ఏర్పాటు చేసిందని వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పండించిన ధాన్యానికి మద్ధతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభాన్ ,వైస్ చైర్మన్ నజీర్ నేతలు తిమ్మప్ప, హాకా మానిటరింగ్ అధికారి సురేందర్‌రెడ్డి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మరుగుదొడ్డి తప్పనిసరి

- మంజూరైన మరుగుదొడ్డిని విధిగా నిర్మించుకోవాల్సిందే ..
- గ్రామ పరిశుభ్రతకు ప్రతి కుటుంబం సహకరించాలె
- మరుగుదొడ్డి నిర్మించుకున్న కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలి
- పల్లెవికాసంలో ఎంపీడీవో నాగేంద్ర


అయిజ :ఉప్పలలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో నాగేంద్ర

అయిజ : రాష్ట్ర ప్రభుత్వం పల్లెల పరిశుభ్రతే లక్ష్యంగా ఇంటింటికీ మరుగుదొడ్డిని మంజూరు చేస్తుందని, మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తప్పని సరిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని ఎంపీడీవో నాగేంద్ర లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఉప్పల గ్రామంలో పల్లెవికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావే శంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉప్పల గ్రామ పంచాయతీతోపాటు శివారు గ్రామమైన ఉప్పల క్యాంపునకు 500 మరుగుదొడ్లను ప్రభుత్వం మంజూరు చేయడంతోపాటు కలెక్టర్ రజత్‌కుమార్ సైని ఆమోదం తెలిపాడన్నారు. వీటి నిర్మాణ పనులు వేగవంతం చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు వెనువెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి విధిగా ఉండాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. అనంతరం గ్రామంలో మంజూరైన 15 మరుగుదొడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు. ప్రధానంగా తాగునీరు, హరితహారం, ఉపాధిహామీ పనులు, ఆరోగ్యం, విద్య తదితర వాటి గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచు జయమ్మ, ఎంఈవో గిరిధర్, ఏఈలు విలియం కేరి, దేవన్న, ఏపీఎం కోటేశ్వరి, ఆర్ఐ లక్ష్మిరెడ్డి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


మానవపాడు : మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో ముషాయిదా బేగం

మానవపాడులో..

మానవపాడు : ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో ముషాయిదా బేగం అన్నారు. బుధవారం మండలంలోని గోకులపాడు గ్రామాన్ని సందర్శించి ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, ఇందుకు ప్రభుత్వం నుంచి రూ. 12 వేలు అందిస్తున్నామని, స్థలం చూపించి నిర్మించుకునేందుకు పేర్లు నామోదు చేయించుకునే వారికి ముందస్తుగా రూ. 6 వేలు అందిస్తామని పేర్కొన్నారు. మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండొచ్చని, మహిళల ఆత్మగౌరవం కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో సర్పంచ్ నరసింహులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


సీఈకి వినతి పత్రం అందజేస్తున్న ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ తనగల సీతారామ్‌రెడ్డి, రైతులు

ఆర్డీఎస్ ఆయకట్టుకు..
నీటిని విడుదల చేయండి

– కలెక్టర్, సీఈలను కోరిన ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్, ఆయకట్టు రైతాంగం

అయిజ : ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలో వానాకాలం, యాసంగిలలో సాగు చేసిన ఆరుతడి పంటలకు నీరు అందక పంటలు ఎండుదశకు చేరుకునే అవకాశం ఉందని, ప్రభుత్వం ఆర్డీఎస్ ఆయకట్టుకు కెటాయించిన నీటి వాటాలో టీబీ డ్యాం నుంచి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ తనగల సీతారామ్‌రెడ్డి, ఆయకట్టు రైతులు కలెక్టర్ రజత్‌కుమార్ సైని, ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల సీఈ ఖగేందర్‌ను కోరారు. బుధవారం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం పనుల పరిశీలనకు వచ్చిన కలెక్టర్, సీఈల దృష్టికి నీటి విడుదల విషయమై ఆయకట్టు రైతుల పక్షాన మాజీ చైర్మన్ వివరించారు. ఈ ఏడాది ఆర్డీఎస్ ఆయకట్టుకు ఐఏబీలో 3 టీఎంసీలను కెటాయింపులను ప్రభుత్వం చేసిందన్నారు. సెప్టెంబర్ 11 నుంచి తుంగభద్ర నదికి వానల వల్ల వచ్చిన వరద నీటితోపాటు కర్నాటక రాష్ట్ర పరిధి నుంచి రీ జనరేట్ నీరు ఆయకట్టుకు చేరిందన్నారు. నీటి రాకను దృష్టిలో ఉంచుకున్న రైతాంగం యాసంగిలో ఆరుతడి పంటలు సాగుచేసుకున్నారని, డిసెంబర్ 25 వరకు నీరు ఆయకట్టుకు అందిందన్నారు. మరో నెల రోజులపాటు ఆయకట్టుకు నీరు అందితే పంటలు చేతికొచ్చే అవకాశం ఉందని వివరించారు. మన వాటా నీటి విడుదలకు వెంటనే నిర్ణయం తీసుకుని విడుదల చేస్తే పంటలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆయకట్టుకు నీటి పారుదల నిలిచిపోయిందని, ఈ తరుణంలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ చైర్మన్ సీఈకి వివరించారు. ఈ విషయమై ఈఎన్‌సీ, భారీనీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకుకెళ్లనున్నట్లు సీఈ ఖగేందర్ రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు నీటి విడుదల జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్, సీఈలను కలిసిన వారిలో ఆయకట్టు రైతులు ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ఇటిక్యాల : మండలంలోని పెద్దదిన్నె గ్రామశివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్ఐ జగదీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామశివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంకాలం తన సిబ్బందితో కలిసి దాడులు చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరి నుంచి రూ.5,220 లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పోస్టర్ విడుదల

అయిజ : ఉద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్న సీపీఎస్ రద్దు కోసం చేపట్టిన ఆయుత ధర్మదీక్షకు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విష్ణు కోరారు. బుధవారం నగరపంచాయతీలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరితో కలిసి ఆయుత ధర్మదీక్ష గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ నెల గజ్వేల్‌లో జరగనున్న ఆయుత ధర్మదీక్షకు సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో భారీగా తరలివచ్చి సీపీఎస్ రద్దుచేసుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు వీరేష్, పరుశరాముడు, గజరాజు, గోవిందు, క్రిష్ణ, ఈశ్వర్, పండరినాథ్‌రెడ్డి, విదూర్, తాయన్న, తదితరులు పాల్గొన్నారు.


ఆయుత ధర్మదీక్ష పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

మార్కెట్ యార్డు చైర్మన్‌కు..
శుభాకాంక్షలు

పెబ్బేరు, నమస్తే తెలంగాణ : రాష్ట్రంలోని మార్కెట్ విక్రయాల్లో పెబ్బేరు మార్కెట్ యార్డు రెండో స్థానం సాధించుకున్న సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ గౌనిబుచ్చారెడ్డికి బుధవారం మార్కెట్ పాలకమండలి సభ్యులు శుభాకంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా గౌని బుచ్చారెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు మార్కెట్ క్రయవిక్రయ మార్కెట్ ఆదాయంలో రూ.కోటి యాభై లక్షల ఆదాయంతో రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు. పెబ్బేరు మార్కెట్ యార్డు రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచేందుకు సహకరించిన పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పెబ్బేరు మార్కెట్‌ను ఇంతటి స్థాయికి తీసుకువచ్చిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


చైర్మన్‌కు మిఠాయిలు తినిపిస్తున్న సభ్యులు

భక్తి సంకీర్తనలో పర్ధిపురం భజన మండలి



భజన సంకీర్తనలు ఆలపిస్తున్న పర్ధిపురం భజన మండలి సభ్యులు

అయిజ : వేంకటేశ్వర స్వామి దేవాలయ భక్త సమాజము, భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ హైదరాబాద్ వారిచే రంగారెడ్డి జిల్లా, కడ్తాల మండలం, హనుమద్దాసుపల్లి గ్రామంలో నిర్వహించిన 'అఖండ సర్వదేవత నామ భజన సంకీర్తనా యజ్ఞసప్తాహమ్ కార్యక్రమంలో నగరపంచాయతీ పరిధిలోని పర్ధిపురం గ్రామంలోని మల్లిఖార్జున భజన మండలి కళాకారులు పాల్గొన్నారు. బుధవారం రాత్రి నిర్వహించిన భజన సంకీర్తన కార్యక్రమంలో భక్తి కీర్తనలను ఆలపించి దేవస్థాన కమిటీ, భక్తులచే ప్రశంశలు అందుకున్నట్లు మల్లిఖార్జున మండలి భక్త మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్మోనిస్టు కేశవనాయుడు, వీరేష్, తబలిస్టు గోవిందు, నరసింహులు, నారాయణ, ఏకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ధరూర్ : మండల కేంద్రం శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతరేవుల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాజు కు తీవ్ర గాయాలయ్యాయి. రాజు తన సొంత ఆటోలో ధరూర్ వైపు వస్తుండగా, రైల్వే వంతెన సమీపంలో ఆటో అదుపు తప్పడంతో రాజు గాయపడ్డాడు. స్థానికులు 108 అంబులెన్స్‌లో గద్వాల ఏరియా దవాఖానకు తరలించారు.రాజు కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు

జూన్ చివరి నాటికి.. శుద్ధజలం

- రైతుల సంక్షేమం, పల్లెల పచ్చదనం కోసం నిరంతర విద్యుత్ సరఫరా
- పంటలను నిలువ ఉంచుకునేందుకు గోదాంల ఏర్పాటు
- ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉండాలి
- చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్లలో వేయాలి
- తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించుకోండి
- ఎల్ఈడీ బల్బులతో విద్యుత్ పొదుపు చేసుకోవాలి
- వైద్య సేవలు మెరుగుపరిచేందుకు అంబులెన్స్ ఏర్పాటు
- లోవోల్టేజీ పరిష్కారానికి సబ్ స్టేషన్ ఏర్పాటు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

వీపనగండ్ల : జూన్ చివరి నాటికి ఇంటింటికీ శుద్ధజలం అందుతుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ లావణ్య ప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. పల్లెలు పచ్చగా కళకళలాడాలని సాగునీటిని అందించడంతో పాటు ఎకరాకు పెట్టుబడికి రెండు పంటలకు గాను రూ.8వేలు అందించనున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను నిలువ ఉంచుకునేందుకు గోదాములను నిర్మిస్తున్నారన్నారు. సమావేశంలో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, నిరంతర విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ, రోడ్ల నిర్మాణం, వైద్యం, భూ రికార్డుల ప్రక్షాళన తదితర అంశాలపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలన్నారు. ఇంట్లో తడి, పొడి చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెత్తా చెదారాన్ని రిక్షాల ద్వారా తీసుకెళ్లి డంపింగ్ యార్డులలో పారవేయాలని సూచించారు. హరితహారం పథకంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించుకోవాలన్నారు. జూన్ నాటికి వాటర్ గ్రిడ్ పథకం ద్వారా సింగోటం నుంచి గోపల్‌దిన్నె రిజర్వాయర్‌కు అనుసంధానం చేసి వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు ఇంటింటికీ శుద్ధజలం అందించుటకు నల్లా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది కలిసి డోర్‌టూ డోర్ తిరిగి ప్రతి ఇంటికి సిలిండర్ ఉండేలా చూడాలన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరినీ గుర్తించి, రేషన్ సరుకులు అందేలా చూడాలన్నారు. మండల కేంద్రానికి అనుసంధానంగా అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారులను డబుల్‌రోడ్లుగా మార్చనున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్టు ప్రవేశపెట్టినప్పటి నుంచి గర్భవతుల సంఖ్య పెరగడంతో అత్యవసర సేవలందించుటకు అంబులెన్స్‌ను తక్షణమే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ లోవోల్టేజీ సమస్యను అధిగమించుటకు చిన్నంబావి మండల కేంద్రం, వెల్టూర్ గ్రామం మధ్యలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి మెరుగైన విద్యుత్‌ను అందించుటకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యుత్ మీటర్ కలిగి ఉండేందుకు రూ.120తో డీడీ చెల్లించాలన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేసి విద్యుత్ పొదుపు చేయడానికి కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం డబ్బులను కూలీల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. పశువుల పాక, గొర్రెల షెడ్, ధాన్యం తూర్పార బట్టుటకు కల్లాలు ఏర్పాటు చేసుకున్న వారికి రూ.50వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, వంట గదులు తప్పకుండా నిర్మించుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయడంతో పాటు శాలువాతో మంత్రిని సన్మానించారు. తెలంగాణ పీఆర్‌టీయూ, ఆయా పత్రికలకు సంబంధించిన నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అంతకు ముందు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఆర్డీవో చంద్రా రెడ్డి, డీపీవో వీరబుచ్చయ్య, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, నహీమ్ ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.





గోపాల్‌పేట, పెద్దమందడిలలో సీఎం కేసీఆర్, నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

గోపాల్‌పేట : నూతన సంవత్సర కానుకగా నిరంతర విద్యుత్ అందించడం పట్ల బుధవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతుల కష్టాలు ఎరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించడం చరిత్రలో లిఖించతగిందన్నారు. ఇంత వరకు ఏ సీఎం కూడా ఇంత సాహసమైన నిర్ణయం తీసుకోలేదన్నారు. నిరంతర విద్యుత్ ఇచ్చిన రాష్ట్రంగా తెలంగాణకు దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. సాగునీరు అందించేందుకు నిరంజన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేశారని, ఆయన కృషితో ఎంజీకేఎల్ఐ నీటితో చెరువులు, కుంటలు నిండాయని అన్నారు. దీంతో ఆయకట్టు రైతులు చెరువుల కింద సంతోషంగా యాసంగిలో వరినాట్లు వేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కోదండం, బాల్‌రాజు, చంద్రశేఖర్, శరత్‌బాబు, రవి, మన్యం నాయక్, నాగరాజు, పరమేశ్వర్‌రెడ్డి, శంకర్, యాదగిరి, అంజి, వెంకట్ రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకెక్కిన సీఎం కేసీఆర్..

పెద్దమందడి : సీఎం కేసీఆర్ రైతుల పక్షంగా నిలిచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అందులో భాగంగానే నిరంతర కరెంట్‌ను ఇచ్చిన ముఖ్యమంత్రిగా చిరస్థాయిగా నిలుస్తారని ఎంపీపీ దయాకర్, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు రాజాప్రకాష్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్‌లతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సేనాపతి, బుచ్చన్న, బాలస్వామి, రాములు, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

9,10న పీహెచ్‌సీ పోస్టులకు ఇంటర్వ్యూలు

వనపర్తి, నమస్తే తెలంగాణ : జిల్లాలోని వివిధ పీహెచ్‌సీలలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీకి ఈ నెల 9, 10వ తేదీలలో వాక్ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్వేతామహంతి బుధవారం ప్రకటనలో తెలిపారు. నెలకు రూ.42వేల జీతం ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు వారు కోరుకున్న చోట పోస్టింగ్ ఉంటుందని వెల్లడించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండి, మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు చదువుకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఎంబీబీఎస్, కులం ధ్రువపత్రాలను తీసుకువచ్చి జిరాక్స్‌తో హాజరుకావాలన్నారు. 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు collr.wnp@gmail.com ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు డీఎంహెచ్‌వో నెం.9966090362కు గానీ లేదా డీపీఆర్‌వో నెం.9949351689కు గానీ సంప్రదించవచ్చని తెలిపారు.